
A DYNAMIC FILM WEEKLY

# చిత్రాంజలి

శుక్రవారం 20 జూన్ 2025

వెల: రూ.40/-





uv creations
FIRST FRAME ENTERTAINMENTS
VICTIM. CRIMINAL. LEGEND.
GHATI
A KRISH JAGARLAMUDI FILM
PRODUCED BY RAJEEV REDDY, SAI BABU JAGARLAMUDI
TELUGU • HINDI • TAMIL • MALAYALAM • KANNADA
RELEASE
JULY 11TH
WORLDWIDE IN THEATRES
ADITYA MUSIC

A DYNAMIC FILM WEEKLY
చిత్రాంజలి
సంపుటి: 25 - సంచిక: 26
20 జూన్ 2025
20 పేజీలు వెల: రూ.40/-

ఎడిటర్ & పబ్లిషర్
ఏదుల జయప్రకాష్

డిజైనర్
వాసు N.S. పంత

కార్యాలయం:
JP MEDIA
# 3, ఫిలింనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కాంప్లెక్స్, ఫిలింనగర్, హైదరాబాద్- 500 096.
ఫోన్: 9959202958

E-mail:
chitranjali2@gmail.com

### మెగాస్టార్ చిరంజీవి, నయనతార, అనిల్ రావిపూడి

# #Mega157 రెండవ షెడ్యూల్ ముస్సోరీలో ప్రారంభం



మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో #Mega157తో అలరించబోతున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి సరసన నయనతార కథానాయికగా నటిస్తోంది. హైదరాబాద్‌లో మొదటి షెడ్యూల్‌ను ఇప్పటికే ముగించింది టీమ్. ఈ షెడ్యూల్ లో చిరంజీవి పాల్గొన్నారు. రషెస్ అద్భుతంగా ఉన్నాయి. 1990, 2000లలో చిరంజీవి గోల్డెన్ ఎరాలో కనిపించిన వింటేజ్ మెగాస్టార్ కామెడీ టైమింగ్‌ను ఈసారి మళ్లీ చూపించబోతున్నారు. ఇది అభిమానులకు ఒక విజువల్ ట్రీట్.

మెగా157 రెండవ షెడ్యూల్ ఈరోజు ముస్సోరీలోని బ్యూటీఫుల్ హిల్ స్టేషన్‌లో ప్రారంభమవుతుంది. ఈ 10 రోజుల షెడ్యూల్‌లో మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వీటీవీ గణేష్, తదితరులు ప్రధాన తారాగణం పాల్గొంటారు. చిత్ర బృందం కొన్ని కీలకమైన, వినోదాత్మక సన్నివేశాలను చిత్రీకరిస్తుంది. సైరా నరసింహారెడ్డి, గాడ్‌ఫాదర్ తర్వాత నయనతార చిరుతో కలిసి మూడోసారి నటించనుంది.

మెగాస్టార్ చిరంజీవి ఒక స్కూల్ గ్రౌండ్‌లో టేబుల్ మీద కూర్చొని ఉండగా, పిల్లలు తనవైపు పరుగెత్తుకుంటూ వస్తుండగా ఆయన థంబ్స్ అప్ ఇస్తూ ప్రజెంట్ చేసిన ఒక వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఈ విజువల్ చాలా ప్లజెంట్‌గా ఉంది. భీమ్స్ సిసిరోలియో అద్భుతమైన సంగీతం మరింత జాయ్‌ని యాడ్ చేసింది. ఈ వీడియోలో చిరంజీవి చరిస్మాటిక్ ప్రజెన్స్ కట్టిపడేసింది.

ఇటీవల వచ్చిన ఫెస్టివల్ఎంటర్‌టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం' తో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి, తన ట్రేడ్‌మార్క్ క్రియేటివ్ ప్రమోషన్స్ తో #Mega157పై ఇప్పటికే ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్నారు.

ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. ఎస్.కృష్ణ, జి. ఆదినారాయణ కో రైటర్స్. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్. **ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదల కానుంది.**

# నిఖిల్ భారీ ప్రాజెక్ట్ షూట్‌లో ఊహించని ప్రమాదం..



మన టాలీవుడ్ యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ పలు భారీ సినిమాలు ఇప్పుడు చేస్తున్న సంగతి తెలిసిందే. మరి వీటిలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నిర్మాణ సహకారంతో తెరకెక్కుతున్న చిత్రం ది ఇండియన్ హౌస్ కూడా ఒకటి. అయితే ఈ సినిమా షూటింగ్‌లో ఇప్పుడు ఊహించని ప్రమాదం చోటు చేసుకుంది.

ఈ సినిమాలో సముద్ర నేపథ్యంలో భారీ సీక్వెన్స్ ఉండగా దీనికోసం ఒక పెద్ద వాటర్ ట్యాంకర్ లాంటి సెటప్‌ని శంషాబాద్‌లో వేశారు. ఇది ఊహించని విధంగా పగిలిపోవడంతో ఆ ప్రాంతంలో మొత్తం వరదలా మారిపోయిందంట. దీనితో అక్కడే ఉన్న అసిస్టెంట్ కెమెరా మ్యాన్‌కి తీవ్ర గాయాలు అయ్యాయట. తనకే కాకుండా ఇతర సిబ్బందికి కూడా చిన్నపాటి గాయాలు కాగా వెంటనే వారిని హాస్పిటల్ కి తరలించారట. మరి ఈ భారీ సినిమా షూటింగ్‌లో ఇలాంటి ప్రమాదం జరగడం బాధకారమే అని చెప్పాలి. వారంతా త్వరగా కోలుకోవాలని ఆశిద్దాం.

# 'వార్ 2' కోసం డబ్బింగ్ ప్రారంభించిన ఎన్టీఆర్



అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వార్ 2'. ఈ మూవీని ఆగస్ట్ 14న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు. ఇక ఈ ఏడాదిలో అందరూ ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌ల్లో 'వార్ 2' మొదటి స్థానంలో నిలుస్తుంది. ఈ భారీ పాన్-ఇండియా యాక్షన్ దృశ్యాన్ని చూసేందుకు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, బాలీవుడ్‌స్టార్ హీరో హృతిక్‌రోషన్ ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.

ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన 'వార్ 2' టీజర్ దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ టీజర్ ఒక్కసారిగా సినిమా మీద అంచనాల్ని పెంచేసింది. ఇక తాజాగా వార్ 2 డబ్బింగ్ పనుల్ని షురూ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఈ మూవీ కోసం డబ్బింగ్ చెప్తున్నారు. ఈ మేరకు రిలీజ్ చేసిన వీడియో అందరినీ ఆకట్టుకుంటోంది.

ఆదిత్య చోప్రా నిర్మిస్తున్న ఈ 'వార్2' YRF స్పై యూనివర్స్ ఫ్రాంచైజ్‌లో ఆరవ భాగంగా రాబోతోంది. 'వార్ 2'లో హృతిక్‌రోషన్, ఎన్టీఆర్, కియారా అద్వానీలు ప్రధాన పాత్రలను పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంతో అద్భుత లిన్-పంపింగ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వబోతోన్నారు. ఈ చిత్రం ఆగస్టు 14, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.

# గోపీచంద్-సంకల్ప్‌రెడ్డి కాంబినేషన్‌లో ఫస్ట్ లుక్

మన టాలీవుడ్ మ్యాచో స్టార్ గోపీచంద్ గత ఏడాది విశ్వం సినిమాతో క్లీన్ హిట్ కొట్టిన సంగతి తెలిసిందే. మరి ఆ సినిమా తర్వాత ఘాజీ, అంతరిక్షం లాంటి వినూత్న సినిమాలు తెరకెక్కించి మంచి పేరు తెచ్చుకున్న యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు సంకల్ప్ రెడ్డి కాంబినేషన్ లో ఓ భారీ హిస్టారికల్ డ్రామా తాను చేస్తున్నారు. మరి ఈ చిత్రం నుంచి మేకర్స్ లేటెస్ట్‌గా గోపీచంద్ పుట్టినరోజు కానుకగా ఫస్ట్ లుక్ ఇంకా గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. ఈ ఫస్ట్ లుక్‌లో గోపీచంద్ డైనమిక్‌గా వారియర్ లుక్‌లో కనిపిస్తుండగా గ్లింప్స్ కూడా చాలా బాగుంది. సింపుల్ విజువల్స్‌తోనే మంచి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో వచ్చిన ఈ గ్లింప్స్ ఆసక్తి రేకెత్తించింది. ఇక ఈ భారీ సినిమాని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ వారు భారతదేశ చరిత్రలో మర్చిపోయిన అధ్యాయాన్ని ఆధారంగా చేసుకొని తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ సినిమాపై మరిన్ని డీటెయిల్స్ ముందు రానున్నాయి.





# ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్‌లో పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్

**పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్, మైత్రి మూవీ మేకర్స్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ ప్రారంభమైంది. ఈ రోజు పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో అఫీషియల్‌గా షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. పవన్ కళ్యాణ్ ఎంట్రీతో సెట్స్‌లో జోష్ నెలకొంది.**

ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. పవన్‌కళ్యాణ్‌తో పాటు, సినిమాలోని ప్రముఖ తారాగణం కూడా షూటింగ్‌లో పాల్గొంటోంది. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది.

ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. అయనంక బోస్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్. రామ్-లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఆనంద్ సాయి ప్రొడక్షన్ డిజైనర్. స్క్రీన్ ప్లే కె. దశరథ్ రాశారు. అడిషనల్ రైటింగ్ సి చంద్ర మోహన్.



## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా విజయవాడలో సెలూన్ కొనికి లాంచ్

టాలీవుడ్ ఫిల్మ్ ఇండస్ట్రీలో రామ్ కొనికి పేరు తెలియని సెలబ్రిటీ ఉండరు. అతను ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కు పర్సనల్ హెయిర్ స్టైలిస్ట్. ఒక్క పవన్ కళ్యాణ్‌కు మాత్రమే కాదు... టాలీవుడ్ టాప్ స్టార్స్, ఆర్టిస్టులు 25 మందికి పైగా రామ్ కొనికి హెయిర్ స్టైలిస్ట్‌గా వర్క్ చేస్తున్నారు. అతనికి పవన్ అంటే ప్రత్యేకమైన అభిమానం.

సెలబ్రిటీలకు హెయిర్ స్టైలిస్ట్‌గా వ్యవహరించే రామ్ కొనికికి హైదరాబాద్, జూబ్లీ హిల్స్ ఏరియాలో 'సెలూన్ కొనికి' పేరుతో ఒక స్టూడియో ఉంది. ఇప్పుడు ఏపీలో, విజయవాడ ఎంజి రోడ్డులో మరొక స్టూడియో ఓపెన్ చేశారు. పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఆ స్టూడియో లాంచ్ ఆదివారం జరిగింది. హైదరాబాద్‌లో స్టూడియో లాంచ్ కూడా పవన్ చేతుల మీదుగా జరిగింది. 'రామ్' కొనికి పేరులో రాముడు ఉన్నాడు. కానీ, ఆయన పవన్ కళ్యాణ్‌కు భక్తుడు అని, ఆయన వెంట ఎప్పుడూ కనిపించే హనుమంతుడు అని ఇండస్ట్రీలో దగ్గర నుంచి చూసే వ్యక్తులు చెప్పే మాట. ఇప్పుడు పవన్ ఏపీ డిప్యూటీ సీఎం అని తన స్టూడియో ఓపెనింగ్‌కు పిలవలేదు. ఆయన అధికారంలోకి రాకముందు కూడా పవన్‌ను పిలిచారు. ఇప్పుడు కూడా పవన్ కళ్యాణ్ కోసం వెయిట్ చేసి స్టూడియో లాంచ్ చేశారు.

# అఖండ 2: తాండవం దసరా స్పెషల్‌గా సెప్టెంబర్ 25న

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ 'అఖండ 2: తాండవం' కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. ఈ హై-ఆక్టేన్ సీక్వెల్ కథ, స్కేల్, నిర్మాణం, సాంకేతిక నైపుణ్యం.. ప్రతి అంశంలో అఖండను మించి ఉంటుందని హామీ ఇస్తోంది. ప్రతిష్టాత్మకమైన 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట అత్యంత భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం. తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు.



బాలకృష్ణ పుట్టినరోజు (జూన్ 10) పురస్కరించుకొని 'అఖండ 2: తాండవం' సెన్సేషనల్ టీజర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. టీజర్ అదిరిపోయింది. ఈ టీజర్‌తో బాలయ్యకు బెస్ట్ బర్త్ డే గిఫ్ట్ అందించింది అఖండ 2 టీం. ఈ టీజర్‌లో అద్భుతమైన ఎలిమెంట్ ఫెరోషియస్, డివైన్‌తో కూడిన బాలకృష్ణ సెన్సేషనల్ లుక్. ఇది పాత్రకు పర్ఫెక్ట్ యాప్ట్ అయ్యింది. బాలకృష్ణను అందరికంటే అద్భుతంగా ప్రెజెంట్ చేయగలరని బోయపాటి మరో సారి నిరూపించారు.

టీజర్‌లో త్రిశూలం నంది, మంచుతో కప్పబడిన కైలాసం నేపథ్యం మెస్మరైజ్ చేశాయి. ఇది పాత్ర వెనుక ఉన్న రీసెర్చ్, సినిమా ఇతివృత్తాన్ని ప్రజెంట్ చేశాయి. బాలకృష్ణ ఫెరోషియస్ యాక్షన్ గూస్ బంప్స్ తెప్పించింది. "నా శివుడి అనుమతి లేనిదే ఆ యముడైన కన్నెత్తిచూడడు. నువ్వు చూస్తావా.. అమాయకుల ప్రాణాలు తీస్తావా "అంటూ అఘోర పాత్రలో బాలయ్య చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్ మెస్మరైజ్ చేసింది. రౌడీలని పక్కకు విసిరే సన్నివేశాలు, త్రిశూలం షాట్ మైండ్ బ్లోయింగ్‌గా వున్నాయి. యాక్షన్ కొరియోగ్రాఫర్లు రామ్-లక్ష్మణ్ బాలకృష్ణ మాస్ అప్పీల్‌ను అద్భుతంగా ప్రజెంట్ చేశారు. బాలకృష్ణ చెప్పిన డైలాగులు పవర్‌ఫుల్‌గా అద్భుతంగా వున్నాయి. థమన్ నేపథ్య సంగీతం నెక్స్ట్ లెవల్‌లో వుంది. బాలకృష్ణ చిత్రానికి సంగీతం అందించే విషయంలో థమన్ కంప్లీట్ డిఫరెంట్ వరల్డ్‌లో వేస్తారని మరోసారి రుజువైయింది. 14 రీల్స్ ప్లస్ నిర్మాణ విలువలు అత్యు న్నతస్థాయిలో ఉన్నాయి. ప్రతి ఫ్రేమ్ చాలా గ్రాండియర్‌గా వుంది. ప్రస్తుతం, ఈ సినిమాను జార్జియాలోని గ్రాండ్ లొకేషన్లలో చిత్రీకరిస్తున్నారు. అక్కడ అద్భుత సన్నివేశాలని షూట్ చేస్తున్నారు.

సెప్టెంబర్ 25న దసరా స్పెషల్‌గా థియేటర్లలో ఈ సినిమా తాండవం చేస్తుందని మేకర్స్ తెలియజేశారు. ఈ సినిమా దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకోనుంది.

## బాలకృష్ణ, గోపీచంద్ మలినేని NBK-111 అనౌన్స్‌మెంట్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ వరుస బ్లాక్ బస్టర్లతో దూసుకుపోతున్నారు. ఆయన పుట్టినరోజు (జూన్ 10) పురస్కరించుకొని బాలకృష్ణ 111వ చిత్రం అధికారికంగా ప్రకటించారు. NBK111 చిత్రానికి బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తారు. భారీ బ్లాక్‌బస్టర్ హిట్ వీరసింహారెడ్డి తర్వాత ఇది వారి సెకండ్ కొలాబరేషన్. ప్రస్తుతం 'పెద్ది' వంటి పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్న వెంకట సతీష్ కిలారు, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో ఈ కొత్త ప్రాజెక్టును మ్యాసివ్ స్కేల్ లో నిర్మించనున్నారు.

అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ఉగ్రసింహం ఫెరోషియస్ ఇమేజ్ వుంది. దాని ముఖంలో సగం లోహ కవచం, మిగిలిన సగం వైల్డ్‌గా కనిపిస్తోంది. ఈ అద్భుతమైన ఇమేజ్ బాలకృష్ణ ఈ చిత్రంలో పోషించబోయే ఇంటెన్స్ పవర్‌ఫుల్ క్యారెక్టర్‌ని ప్రజెంట్ చేస్తోంది. మాస్, కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లతో అదరగొట్టే దర్శకుడు గోపీచంద్ మలినేని తొలిసారిగా హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లోకి అడుగుపెట్టనున్నారు. బాలకృష్ణకోసం ఆయన ఇంతకు ముందు చూడని అవతార్‌ను రూపొందిస్తున్నారు. ఇది గ్రాండియర్, హిస్టరీ, హై-ఆక్టేన్ యాక్షన్‌ను బ్లెండ్ చేసే ఒక ఎపిక్ స్టోరీ. పవర్ ఫుల్ అండ్ యూనిక్‌గా వుండబోతున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ చివరి దశలో ఉంది.






# బ్రెస్ట్ క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం ద్వారా సులభంగా నివారించవచ్చు

## - ప్రెస్‌మీట్‌లో అపోలో హాస్పిటల్స్ సీఎస్ఆర్ విభాగం వైస్ చైర్‌పర్సన్ ఉపాసన కామినేని కొణిదెల



**హెల్త్ కేర్ టెక్నాలజీలో అగ్రగామిగా ఉన్న ఫ్యూజిఫిల్మ్ ఇండియా తాజాగా 'త్వరగా గుర్తించండి, త్వరగా పోరాడండి' అనే సీఎస్ఆర్ ప్రచారం ప్రారంభించింది. అపోలో హాస్పిటల్స్ సీఎస్ఆర్ విభాగం వైస్ చైర్‌పర్సన్ ఉపాసనా కామినేని కొణిదెల దీన్ని ప్రారంభించారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించి, దాన్ని త్వరగా గుర్తించాల్సిన అవసరంపై ఈ ప్రచారం ప్రధానంగా దృష్టిసారిస్తుంది. ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై కొన్ని అపోహలు ఉన్న ప్రాంతాల్లో ఈ ప్రచారం ముమ్మరంగా చేస్తారు. దేశంలోని 24 నగరాల్లో ఈ ప్రచారం ఉంటుంది. ఇది మొత్తం 1.5 లక్షల మంది మహిళలను చేరుకుంటుంది. నిర్మాణాత్మక సమాజ భాగస్వామ్యం, ఆరోగ్య ముప్పు అంచనాలతో శిక్షణ పొందిన క్షేత్రస్థాయి సిబ్బంది ఆధ్వర్యంలో ఇది కొనసాగుతుంది. ఈ కార్యక్రమాన్ని అపోలో ఫౌండేషన్ అమలు చేస్తోంది. ఆరోగ్యంపై అవగాహన కలిగిన సమాజాన్ని నిర్మించడంలో ఫ్యూజిఫిల్మ్ ఇండియా నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది.**

భారతీయ మహిళల్లో చాలా ఎక్కువగా కనిపించే క్యాన్సర్లలో రొమ్ము క్యాన్సర్ ప్రధానమైనది. ఐసీఎంఆర్ వారి జాతీయ క్యాన్సర్ రిజిస్ట్రీ అంచనాల ప్రకారం, మహిళలకు వచ్చే మొత్తం క్యాన్సర్లలో 14% ఇదే ఉంటోంది. ప్రతి 29 మంది మహిళల్లో ఒకరికి జీవితకాలంలో రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. దురదృష్టవశాత్తు, తగినంత అవగాహన లేకపోవడం, అపోహలు, సరైన వైద్యసదుపాయం అందుబాటులో లేకపోవడంతో చాలా కేసులను ఆలస్యంగా గుర్తిస్తున్నారు. ఈ సవాళ్లను అధిగమించేందుకే 'త్వరగా గుర్తించండి, త్వరగా పోరాడండి' అనే ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక స్థాయిలో నమ్మదగిన, సాంస్కృతికంగా సున్నితమైన సమాచారాన్ని అందించేలా ఇది ఉంటుంది. గౌరవప్రదమైన బహిరంగ చర్చలు, వర్క్‌షాప్‌లు, అవగాహన సదస్సులు నిర్వహించి, మహిళలు తమ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించేలా ఇది చూస్తుంది. తద్వారా వారు తమ లక్షణాలను త్వరగా గుర్తించి, స్వీయ పరీక్షల ద్వారా అర్థం చేసుకుని చికిత్సలు పొందేలా చూస్తారు.

**ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ సీఎస్ఆర్ విభాగం వైస్ చైర్‌పర్సన్ ఉపాసన కామినేని కొణిదెల మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. మహిళలు, ఆరోగ్యం, మార్పు కోసం మా వెంట నిలబడ్డ అందరికీ థాంక్ యూ. మహిళలు భయపడకుండా, గౌరవంగా, ఆరోగ్యంగా జీవించాలనేది నా కోరిక. ఈ రోజు మనం ఒక ఉద్యమానికి శ్రీకారం చుట్టుతున్నాం. టెక్నాలజీని సాధారణ మహిళల జీవితాల్లోకి తీసుకురావడమే ఈ కార్యక్రమం లక్ష్యం. ఆరోగ్య వ్యవస్థను ఒక ఉద్యమంగా మార్చే మొదటి అడుగు ఇది.

భారత్‌లో ప్రతి 4 నిమిషాలకు ఒక మహిళకు బ్రెస్ట్ క్యాన్సర్ బారినపడుతోంది. ప్రతి 13 నిమిషాలకు ఒక మహిళ ఈ కారణంగా ప్రాణాలు కోల్పోతుంది. భారత మహిళల్లో 50 శాతం మందికి పైగా బ్రెస్ట్ క్యాన్సర్ లేటు స్టేజ్ గుర్తించబడుతుంది. ఇది ముఖ్యంగా స్క్రీనింగ్ తగినసేవలు లేని సముదాయాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. నేషనల్ బ్రెస్ట్‌క్యాన్సర్ అవేర్నెస్ క్యాంపెయిన్‌ద్వారా బ్రెస్ట్ హెల్త్‌కేర్ వర్కర్లు ఇప్పుడు నేరుగా మహిళల వద్దకు వెళ్లనున్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల శివార్లలోని బస్తీలు, తక్కువ ఆదాయ గల కుటుంబాల వద్దకు వెళ్లి సేవలు అందించనున్నారు. దేశంలో 24 రాష్ట్రాల్లో దాదాపు 1.5 లక్షల మహిళలకు ఈ సేవలు అందనున్నాయి.

తమిళనాడు అరగొండలోని పైలెట్ ప్రోగ్రామ్ ద్వారా అనేక మహిళలకు సేవలు అందించగలిగాం. దీని ద్వారా 150 ప్రాణాలు కాపాడగలిగాం. ఇది చారిటీ కాదు మా బాధ్యత. సెల్ఫ్ ఎగ్జామ్స్ అనేది చెడుగా భావించాల్సినవి కాదు. మనము బ్లడ్ షుగర్ గురించి ఎంత సాధారణంగా మాట్లాడగలుగుతామో అలాగే బ్రెస్ట్ హెల్త్ గురించీ మాట్లాడాలి. అవగాహన కల్పించాలి. డాక్టర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, ఇనిస్టిట్యూషన్లు, కమ్యూనిటీ లీడర్లు..మీ అనుభవాలను షేర్ చేయండి. ఒక మార్పు ప్రారంభం కావాలి. అపోలో ఫౌండేషన్‌లో పనిచేయడం, దేవుడు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. దయచేసి మహిళలు ముందుగా స్క్రీనింగ్ చేయించుకునేలా ప్రోత్సహించండి.

**ఫ్యూజిఫిల్మ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కోజి వాడా మాట్లాడుతూ** త్వరగా గుర్తించడం, అవగాహన ద్వారా బ్రెస్ట్ క్యాన్సర్‌ని నివారించవచ్చు. "Find it Early, Fight it Early" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించే ఈ ప్రచారంతో మహిళలకు తగిన అవగాహన కల్పించి, వ్యాధిని త్వరగా గుర్తించి, వీలైనన్ని ప్రాణాలను కాపాడాలన్నదే మా లక్ష్యం' అన్నారు.

తన సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా ఫ్యూజిఫిల్మ్ ఇండియా సంస్థ ఆరోగ్య సంరక్షణను అందరికీ మరింత అందుబాటులో ఉండేలా చూస్తోంది. ఇప్పటివరకు ఇవి అందనివారికి అందించడం, త్వరగా గుర్తించడం, అవగాహన ద్వారా దాన్ని నివారించే చర్యలు చేపట్టడం మా దా ఇందులో భాగమే. 'త్వరగా గుర్తించండి, త్వరగా పోరాడండి' అనే ప్రచారం.. ఫ్యూజిఫిల్మ్ గ్రూప్ సస్టెయినబుల్ వాల్యూ 2030 ప్రణాళికకు అనుగుణంగా ఉంది. వైద్యం అందరికీ సమానంగా అందాలని, ఇప్పటివరకు అందనివారికి అందించడం ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యం. ప్రభావం బాగా అవసరమైన చోట సేవలు అందించడం ద్వారా ఈ ప్రపంచానికి మరిన్ని నవ్వులు అందించాలన్న కంపెనీ గ్రూప్ లక్ష్యాన్ని ఈ ప్రచారం ప్రతిబింబిస్తుంది.





# కుబేర వెరీ డిఫరెంట్ ఫిల్మ్.. శేఖర్ కమ్ముల అద్భుతంగా తీశారు

**- కింగ్ నాగార్జున**

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రిమెండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, 'ట్రాన్స్ ఆఫ్ కుబేర' చార్ట్ బస్టర్ రెస్పాన్స్‌తో మ్యూజిక్ చార్ట్స్‌లో టాప్ ట్రెండింగ్‌లో వున్నాయి. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి SVCLLP సునీల్ నారంగ్, పుస్కర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. కుబేర తెలుగు, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలోని 'పీ పీ డుమ్ డుమ్' పాటని ముంబయిలో గ్రాండ్‌గా లాంచ్ చేశారు.

**సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో హీరో ధనుష్ మాట్లాడుతూ...** అందరికీ నమస్కారం. కుబేర చాలా స్పెషల్ ఫిలిం. చాలా డిఫరెంట్ ఫిలిం. నా మనసుకు చాలా దగ్గరైన సినిమా. ఈ సినిమా షూటింగ్ ఫెంటాస్టిక్ ఎక్స్‌పీరియన్స్. నాగార్జునగారితో కలిసి వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. చాలా పాజిటివ్ టీంతో కలిసి పనిచేసాం. ఈ సినిమాలో బిగ్గర్ క్యారెక్టర్‌ని ప్లే చేశాను. ఈ పాత్ర కోసం ఎంతో రీసెర్చ్, హోమ్ వర్క్ చేశా' అని చెప్పను (నవ్వుతూ). మా డైరెక్టర్ గారిని ఫాలో అయ్యాను. శేఖర్‌గారు బ్రిలియంట్ డైరెక్టర్. ఇలాంటి క్యారెక్టర్‌ని నేను ఇప్పటి వరకు చేయలేదు. డైరెక్టర్ శేఖర్‌గారు వెరీ ప్యూర్ పర్సన్. ఆయన కారణంగానే ఈ సినిమా చేశాను. ఆయన 20 నిమిషాలు ఈ కథ చెప్పారు. ఆయన ఎనర్జీ నాకు చాలా నచ్చింది. వెంటనే ఓకే చేశాను. చాలా హానెస్ట్‌గా తీసిన సినిమా ఇది. ఈ సినిమా నా బాల్యాన్ని గుర్తుకు తెచ్చింది. ఓ డంపింగ్‌యార్డ్‌లో దాదాపు 7 గంటలపాటు నేను, రష్మిక షూటింగ్‌లో పాల్గొన్నాం. అక్కడ అంత సేపు ఉన్నా ఆమె బాగానే ఉంది. 'నాకేం వాసన రావట్లేదు' అని చెప్పింది. మరి ఆమెకు ఏమైందో నాకు తెలియదు (నవ్వుతూ). ఇలా ఎన్నో మంచి జ్ఞాపకాలు పంచింది కుబేర. జూన్ 20న ఈ సినిమాని చూడండి. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది' అన్నారు.

**హీరో కింగ్ నాగార్జున మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. మీరందరూ చూపించే ప్రేమకి కృతజ్ఞతలు. శివ, క్రిమినల్..ఇలా నా కెరీర్ బిగినింగ్ నుంచి నా చిత్రాలకి ఇక్కడ ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారు. నా డబ్బింగ్ చిత్రాలు కూడా ఇక్కడ చాలా అద్భుతంగా యాక్సెప్ట్ చేశారు. కుబేర నాకు చాలా స్పెషల్ ఫిలిం. ఏదైనా డిఫరెంట్‌గా చేయాలి అనుకున్నప్పుడు శేఖర్ వచ్చారు. ఆయనతో గత 15 ఏళ్లుగా పని చేయాలని అనుకుంటున్నాను. ఆయన ఈ సినిమా గురించి చెప్పినప్పుడు మరో ఆలోచన లేకుండా ఓకే చేశాను. శేఖర్ బ్రిలియంట్ ఫిలిం మేకర్. తన సెన్సిబిలిటీస్ అద్భుతంగా ఉంటాయి. తన మనసు చాలా స్వచ్ఛంగా ఉంటుంది. అది స్క్రీన్ మీద కనిపిస్తుంది. జిమ్ సర్బ్‌తో కలిసి పనిచేయడం మంచి ఎక్స్‌పీరియన్స్. తెలుగు చాలా చక్కగా మాట్లాడారు. రష్మిక పవర్‌హౌస్ ఆఫ్ టాలెంట్. తన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్స్ అవుతున్నాయి. తను ఈ సినిమాలో అద్భుతంగా నటించింది. డబ్బింగ్ చూసిన తర్వాత తనకు ఫోన్ చేసి అభినందించాను. ఇందులో తన పెర్ఫార్మెన్స్ మిమ్మల్ని అలరిస్తుంది. దేవిశ్రీ నా ఫేవరెట్ మ్యూజిక్ డైరెక్టర్. ఈ సినిమా కోసం అవుట్ స్టాండింగ్ మ్యూజిక్ ఇచ్చారు. తన సంగీతంతో సినిమాని మరో స్థాయికి తీసుకువెళ్లారు. ధనుష్ బ్రిలియంట్ యాక్టర్. ఈ సినిమాలో అద్భుతంగా చేశారు. తన ప్రతి సినిమాకి వైవిధ్యం చూపిస్తుంటారు. తనతో కలిసి వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. జూన్ 20న మీరందరూ సినిమా చూసి ఎంజాయ్ చేయాలి' అన్నారు



**హీరోయిన్ రష్మిక మందన మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. ఒక నటిగా కుబేర సినిమా నాకు చాలా అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. ఇది ఒక ఓ'బెవర్ లాంటి సినిమా. అన్నీ కూడా రియల్ లొకేషన్స్‌లో షూట్ చేయడం జరిగింది. నాగార్జున సర్, ధనుష్‌గారితో కలిసి నటించడం ఆనందంగా ఉంది. శేఖర్‌గారితో వర్క్ చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్. ఈ సినిమాలో మా పెర్ఫార్మెన్స్ మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. ఈ సినిమాలో నా క్యారెక్టర్ మీ అందరిని సర్ప్రైజ్ చేస్తుంది. ఆడియన్స్ రియాక్షన్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. నా గత సినిమాల్లో పాత్రలు గీతాంజలి, శ్రీవల్లి లానే 'కుబేర'లో ప్లే చేసిన రోల్ కూడా ప్రేక్షకులకు గుర్తుండిపోతుంది' అన్నారు.

**యాక్టర్ జిమ్ సర్బ్ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. ఈ సినిమాల్లో మోస్ట్ ఆఫ్ ది సీన్స్ నాగార్జున గారితో చేశాను. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్.

## కుబేరకు డబ్బింగ్ పూర్తి చేసిన కింగ్ నాగార్జున

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా కింగ్ నాగార్జున 'కుబేర'కు తన డబ్బింగ్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా డబ్బింగ్ స్టూడియోలో నాగార్జున, శేఖర్ కమ్ముల, నిర్మాత పుస్కర్ రామ్మోహన్ కలిసి మాట్లాడుతున్న ఫోటోలని మేకర్స్ షేర్ చేశారు. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రిమెండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, 'ట్రాన్స్ ఆఫ్ కుబేర' చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో మ్యూజిక్ చార్ట్స్‌లో టాప్ ట్రెండింగ్‌లో వున్నాయి. ప్రమోషనల్ కంటెంట్‌తో కుబేర మీద ఉన్న హైప్ నెక్స్ట్ లెవెల్‌కి చేరుకుంది. క్యారెక్టర్ బేస్డ్ నరేటివ్స్ తో అదరగొట్టే శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని నెవర్ బిఫోర్‌గా తీర్చిదిద్దారు.

## థర్డ్ సింగల్ పీ పీ డుమ్ డుమ్ రిలీజ్

ధనుష్, నాగార్జున, శేఖర్ కమ్ముల 'కుబేర' సినిమా ప్రమోషన్స్ పాన్-ఇండియా స్థాయిలో జరుగుతున్నాయి. మూవీ టీం వివిధ నగరాల్లో పర్యటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా, ఈ సినిమా నుండి థర్డ్ సింగిల్ పీ పీ డుమ్ డుమ్ నిన్న ముంబైలో గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ఈ ట్రాక్‌ను ఈరోజు అఫీషియల్‌గా సబ్లిక్‌కి రిలీజ్ చేశారు. రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ పెప్పీ బీట్స్‌తో ఈ ట్రాక్‌ను అద్భుతంగా కంపోజ్ చేశారు. ఈ కంపోజిషన్ సింగిల్ లైఫ్‌ని ప్రజెంట్ చేస్తోంది. ఈ పాట రష్మిక మందన్న పాత్ర చుట్టూ చిత్రీకరించారు. ఆమె గర్ల్స్ హాస్టల్‌లో తన గ్యాంగ్ తో కలిసి 'సింగిల్‌గా ఉండటమే హాయిగా జీవించడానికి మార్గం' అనే సందేశాన్ని చెప్పడం అలరించింది. చైతన్య పింగళి రాసిన సాహిత్యం అద్భుతంగా వుంది. ఇంద్రావతి చౌహాన్ తన వాయిస్‌తో పాటకు జీవం పోసింది. రష్మిక తన పాత్రలో ఒదిగిపోయింది. పెళ్లికి ఒత్తిడి చేసేవారి మాటలతో ప్రభావితం కాకుండా ఉండే ప్రతి అమ్మాయి స్ఫూర్తిని ప్రజెంట్ చేసింది. కుబేరలో ప్రతి పాట డిఫరెంట్‌గా ఉంటూ కథ నేపథ్యాన్ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. ఈ చిత్రానికి తగిన భావోద్వేగాలు, జోనర్‌కు తగ్గట్టు పాటలు రూపొందించి, కథను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లేలా చేశారు.


SONALI NARANG PRESENTS
SREE VENKATESWARA CINEMAS LLP
(A Unit of Asian Group)
WITH THE BLESSINGS OF NARAYANDAS K NARANG
AMIGOS CREATIONS Pvt. Ltd.
IN CINEMAS
20TH JUNE
WORLDWIDE
SEKHAR KAMMULA'S
KUBERAA
SUNIEL NARANG
PUSKUR RAM MOHAN RAO
A DEVI SRI PRASAD MUSICAL
THOTA THARANI
NIKETH BOMMI
KARTHIKA SRINIVAS R
కుబేర குபேரா कुबेर കുബേര ಕುಬೇರ
ADITYA MUSIC
ROMEO PICTURES
FILMYDICE
mugafi
prime video



### సూర్య, వెంకీ అట్లూరి కలయికలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం

# #Suriya46 షూటింగ్ ప్రారంభం

**వైవిధ్యమైన పాత్రలు, చిత్రాలతో వివిధ భాషల ప్రేక్షకులకు చేరువైన తమిళ అగ్ర కథానాయకుడు సూర్య, తన తదుపరి చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో చేస్తున్నారు. సూర్య 46వ చిత్రంగా రూపొందుతోన్న ఈ ప్రాజెక్ట్ ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఇటీవల హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రతిష్టాత్మక ద్విభాషా చిత్ర షూటింగ్ ను నేడు ప్రారంభించారు.**



ప్రతిభావంతులు సూర్య, వెంకీ అట్లూరి మొదటిసారి చేతులు కలపడంతో.. కేవలం ప్రకటనతోనే తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలలో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమా ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని అందరూ ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. అందరి ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ చిత్రీకరణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా "వేడుక, భావోద్వేగం మరియు వినోదం వైపు తొలి అడుగు" అంటూ సూర్య ముందుకి అడుగు వేస్తున్న అద్భుతమైన పోస్టర్‌ను చిత్ర బృందం పంచుకుంది.

తమిళ కథానాయకుడు అయినప్పటికీ పలు సంవత్సరాల నుంచి తెలుగు ప్రేక్షకుల ప్రేమను కూడా పొందుతున్న సూర్య.. ఇప్పుడు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం.33తో తమిళ మరియు తెలుగు అభిమానులను మరింతగా అలరించడానికి సిద్ధమవుతున్నారు. మొదటి నుంచి పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, ఎప్పటికప్పుడు సృజనాత్మక సరిహద్దులను చెరిపేస్తున్న సూర్య.. ఇప్పుడు 'సూర్య 46'తో మరో వైవిధ్యభరితమైన చిత్రాన్ని అందించబోతున్నారు.

లోతైన భావోద్వేగాలను, వాణిజ్య అంశాలను మిళితం చేస్తూ ప్రస్తుత తరంలో గొప్ప కథకులలో ఒకరిగా పేరు పొందారు దర్శకుడు వెంకీ అట్లూరి. గత రెండు చిత్రాలు సార్(వాతి), లక్కీ భాస్కర్ ఘన విజయాలను సాధించి.. దర్శకుడిగా వెంకీ అట్లూరి స్థాయిని మరింత పెంచాయి. సార్, లక్కీ భాస్కర్ తరహాలోనే మరో గొప్ప కథను అందించబోతున్నారు వెంకీ అట్లూరి.

'సూర్య46'పై రోజురోజుకి అంచనాలు పెరిగిపోతున్నాయి. 'ప్రేమలు'తో ఆకట్టుకున్న యువ సంచలనం మమిత బైజు కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రంతో రవీనాటాండన్ తెలుగు సినీ పరిశ్రమకు తిరిగి వస్తున్నారు. రాధిక శరత్‌కుమార్ కీలకపాత్ర పోషిస్తున్నారు. సార్(వాతి), లక్కీ భాస్కర్ చిత్రాలతో తన సంగీతంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన జి.వి. ప్రకాష్ కుమార్.. మరోసారి వెంకీ అట్లూరితో చేతులు కలిపి, తన సంగీతంతో మాయ చేయబోతున్నారు.

ఈ చిత్ర కోసం ప్రతిభగల సాంకేతిక బృందం పని చేస్తోంది. ఛాయాగ్రాహకుడిగా నిమిష్ రవి, కళా దర్శకుడిగా బంగ్లాన్ వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అద్భుతమైన చిత్రాలను అందిస్తూ, వరుస ఘన విజయాలను ఖాతాలో వేసుకుంటున్న నిబద్ధత గల నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాని 2026 వేసవిలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**వర్కింగ్ టైటిల్:** సూర్య46 - ప్రొడక్షన్ నెం. 33

**తారాగణం:** సూర్య, మమిత బైజు, రవీనా టాండన్, రాధిక శరత్ కుమార్

# నిర్మాత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా ఘనంగా నిశ్శబ్ద టీజర్ రిలీజ్

**మనోజ్ కుమార్, ఆశిత రెడ్డి హీరో హీరోయిన్స్‌గా నటిస్తున్న సినిమా "నిశ్శబ్ద". ఈ చిత్రాన్ని శ్రీ రిషి సాయి ప్రొడక్షన్ బ్యానర్‌పై శ్రీనివాస్, ఎం.సంధ్యారాణి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ కథతో దర్శకుడు రమణమూర్తి తంగెళ్లపల్లి రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న "నిశ్శబ్ద" సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు నిర్మాత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర టీజర్ ను హైదరాబాద్ లో ఘనంగా రిలీజ్ చేశారు. అనంతరం చిత్రబృందం కేక్ కట్ చేసి నిర్మాత శ్రీనివాస్ బర్త్ డే సెలబ్రేషన్స్ జరిపారు. ఈ కార్యక్రమంలో యువ హీరోలు కృష్ణ, సంజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.**



**నటుడు సూర్య మాట్లాడుతూ..** "నిశ్శబ్ద" చిత్రంలో ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేశాను. ఈ పాత్ర నాకు మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాను. మా ప్రొడ్యూసర్ శ్రీనివాస్‌గారికి బర్త్ డే విషెస్ చెబుతున్నా. ఆయన ఈ చిత్రంతో ఎంతోమంది కొత్త వాళ్లకు అవకాశం కల్పించారు. అన్నారు.

**యువ హీరో కృష్ణ మాట్లాడుతూ..** "నిశ్శబ్ద" సినిమా టీజర్ బాగాబాగుంది. మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా. డైరెక్టర్ రమణమూర్తి మంచి హారర్ థ్రిల్లర్ మూవీని చూపించబోతున్నాడు. ప్రొడ్యూసర్ శ్రీనివాస్‌గారు ఇలాగే చాలామంది యంగ్ టాలెంట్‌కు అవకాశాలు ఇవ్వాలి. అన్నారు.

**యువ హీరో సంజయ్ మాట్లాడుతూ..** టీజర్ లాంఛ్ సందర్భంగా "నిశ్శబ్ద" టీమ్ అందరికీ బెస్ట్ విషెస్ అందిస్తున్నా. సినిమాల్లో చిన్నవి, పెద్దవి అనేవి ఉండవు కంటెంట్ బాగున్న చిత్రాలను ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. "నిశ్శబ్ద" సినిమాలో కూడా మంచి కంటెంట్ ఉన్నట్లు టీజర్‌తో తెలుస్తోంది. ఈ సినిమాను మీరంతా సక్సెస్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.

**హీరో మనోజ్ కుమార్ మాట్లాడుతూ..** "నిశ్శబ్ద" మూవీలో హీరోగా నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రానికి ఆడిషన్ ఇచ్చి సెలెక్ట్ అయ్యాను. మా డైరెక్టర్ రమణమూర్తిగారు ఇచ్చిన సజెషన్స్ వల్లే ఈ మూవీలో బాగా నటించగలిగాను. షూటింగ్ టైమ్‌లో ప్రతి విషయంలో జాగ్రత్తలు తీసుకున్నారు. మాది చిన్న సినిమా కాదు. మంచి స్ట్రాంగ్ కంటెంట్ ఉన్న సినిమా. హారర్ ఎలిమెంట్స్ ఆకట్టుకుంటాయి. ఎక్కడా అసభ్యత ఉండదు. క్లీన్ హారర్ మూవీగా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. అన్నారు.

**హీరోయిన్ ఆశిత రెడ్డి మాట్లాడుతూ..** "నిశ్శబ్ద" చిత్రంతో నేను హీరోయిన్‌గా మీ ముందుకు వస్తున్నాను. ఈ సినిమాలో నాకు ఎక్కువగా డైలాగ్స్ ఉండవు. పర్ ఫార్మెన్స్‌తోనే ఆకట్టుకునే ప్రయత్నం చేశా. నాతో పాటు నటించిన ప్రతి ఆర్టిస్ట్, టెక్నీషియన్ చాలా సపోర్ట్ చేశారు. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రమణమూర్తిగారికి, ప్రొడ్యూసర్స్ శ్రీనివాస్, సంధ్యారాణిగారికి థ్యాంక్స్ చెబుతున్నా. అన్నారు.

**నిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ..** ఈ రోజు నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నా. "నిశ్శబ్ద" టీజర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా. సినిమా కూడా అంతే బాగుంటుంది. త్వరలోనే మా మూవీని థియేటర్స్‌లోకి తీసుకొస్తాం. ఇంకా నాలుగైదు ఇంట్రెస్టింగ్ మూవీస్ మా ప్రొడక్షన్ నుంచి రాబోతున్నాయి. ప్రస్తుతం ఆ చిత్రాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. వీలైనంతమంది కొత్త వాళ్లకు అవకాశాలు ఇచ్చి కంటెంట్ ఉన్న మంచి చిత్రాలు నిర్మించాలని ప్లాన్ చేస్తున్నాం. అన్నారు.

**నిర్మాత ఎం. సంధ్యారాణి మాట్లాడుతూ..** మా "నిశ్శబ్ద" సినిమా టీజర్ లాంఛ్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఒక డిఫరెంట్ హారర్ థ్రిల్లర్ మూవీగా మా సినిమా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నాం. మా సంస్థ నుంచి మరిన్ని మంచి చిత్రాలు రాబోతున్నాయి. అన్నారు.

**డైరెక్టర్ రమణమూర్తి తంగెళ్లపల్లి మాట్లాడుతూ..** నేను గతంలో ప్రేమతరంగాలు అనే ఓ లవ్ స్టోరీ మూవీ రూపొందించాను. ఇప్పుడు "నిశ్శబ్ద" అనే హారర్ థ్రిల్లర్ తెరకెక్కిస్తున్నాను. ఈ సినిమా చేసే క్రమంలో ప్రొడ్యూసర్ శ్రీనివాస్‌గారు ఎంతో సపోర్ట్ అందించారు. మొత్తం రాత్రుళ్లు షూటింగ్ చేశాం. సాయంత్రం ఆరుగంటల నుంచి ఉదయం వరకు షూటింగ్ చేసేవాళ్లం. మా కాస్ట్ అండ్ క్రూ షూటింగ్‌కు ఎంతో సపోర్ట్ చేశారు అన్నారు.

**నటి నాగలక్ష్మి మాట్లాడుతూ..** నేను "నిశ్శబ్ద" చిత్రంలో దెయ్యం పాత్రలో కనిపిస్తాను. మాలాంటి యంగ్ టాలెంట్‌కు అవకాశం ఇచ్చి ఎంకరేజ్ చేస్తున్న మా ప్రొడ్యూసర్స్, డైరెక్టర్ గారికి థ్యాంక్స్. అన్నారు.


SMT. ANITHA PRESENTS
SRI VENKATESWARA CREATIONS
DIL RAJU
BANGER
1.5
MILLION +
VIEWS
(ONLY ORGANIC VIEWS)
TRENDING
#2
ON
NITHIIN
తమ్ముడు
SRIRAM VENU
RAJU SHIRISH
K V GUHAN B.AJANEESH LOKNATH SH.PRAWIN PUDI G M SEKHAR
4TH JULY
IN THEATRES






# కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న తమ్ముడు చిత్రాన్ని ఎంజాయ్ చేస్తారు

**- ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో నిర్మాత దిల్ రాజు**

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ "తమ్ముడు". దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమిగౌడ కీలకపాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న "తమ్ముడు" సినిమా వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్‌ను హైదరాబాద్‌లో ఘనంగా రిలీజ్ చేశారు.

**ఎడిటర్ ప్రవీణ్ పూడి మాట్లాడుతూ** - దిల్ రాజుగారి బ్యానర్‌లో అద్భుతమైన చిత్రాలకు పనిచేసే అవకాశం లభించింది. తమ్ముడు చిత్రాన్ని శ్రీరామ్ వేణుగారు చాలా కొత్తగా స్క్రీన్ మీద ప్రెజెంట్ చేశారు. హీరో నితిన్, ఇతర నటీనటులు పర్‌ఫార్మెన్స్ చాలా బాగుంది. తమ్ముడు సినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు.

**సినిమాటోగ్రాఫర్ కేవీ గుహన్ మాట్లాడుతూ**- శ్రీరామ్‌వేణుతో ఎంసీఏ, వకీల్‌సాబ్ మూవీస్‌కు వర్క్ చేశాను. తమ్ముడు మూవీ ఒక సర్‌ప్రైజింగ్ ఫిల్మ్. శ్రీరామ్ వేణు ఒక సర్‌ప్రైజింగ్ సబ్జెక్ట్‌ను మీకు చూపించబోతున్నారు. ట్రైలర్ మీకు నచ్చిందని భావిస్తున్నా. తమ్ముడు సినిమా ప్రేక్షకులందరికీ ట్రీట్ కావాలి. అన్నారు.

**బేబి దిత్య మాట్లాడుతూ**- ఈ మూవీలో నా క్యారెక్టర్ పేరు దిత్య. సెట్‌లో వీళ్లందరితో కలిసి వర్క్ చేయడం చాలా హ్యాపీగా అనిపించింది. అందరూ నన్ను బాగా చూసుకున్నారు. బాగా చూసుకోవడం అంటే చాక్లెట్స్ ఇవ్వడం కాదు. నాతో మాట్లాడటం, ఆడుకోవడం చేశారు. నితిన్‌గారు ఫన్‌గా ఉండేవారు అన్నారు.

**నటి స్వసిక విజయన్ మాట్లాడుతూ**- తమ్ముడు మూవీలో నటించే అవకాశం రావడం హ్యాపీగా ఫీలవుతున్నాను. నేను కెరీర్‌లో బిగినింగ్‌లో ఉన్నాను. ఇలాంటి టైమ్‌లో మంచి రోల్ దొరకడం సంతోషంగా ఉంది. అందుకు నిర్మాత దిల్ రాజుగారికి, డైరెక్టర్ శ్రీరామ్ వేణుగారికి థ్యాంక్స్ చెబుతున్నా. తమ్ముడు మూవీలో టాలెంటెడ్ కాస్టింగ్‌తో నటించడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. ఈ సినిమా ప్రేక్షకులకు ఒక విజువల్ ట్రీట్‌లా ఉంటుంది. జూలై 4న తమ్ముడు మూవీని థియేటర్స్‌లో చూడండి. అన్నారు.

**నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ**- మా సంస్థలో సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్‌బస్టర్ తర్వాత తమ్ముడు మూవీ రిలీజ్ డేట్ ఎప్పుడెప్పుడు అనౌన్స్ చేస్తామా అని ఎదురు చూశాం. ఈ సినిమా కోసం డైరెక్టర్ శ్రీరామ్ వేణు నాలుగేళ్లు కష్టపడ్డారు. ఈ కథ అనుకున్నప్పుడే విజువల్, సౌండింగ్ కొత్తగా ఉండేలా డిజైన్ చేస్తానని శ్రీరామ్ చెప్పాడు. అన్నట్లుగానే చాలా కష్టపడి చేశాడు. ఈ సినిమా [illegible] మామూలుగా ఉంటుందా అని మన మీడియా మిత్రులు అడుగుతున్నారు. ఇది అక్కా తమ్ముడి మధ్య జరిగే కథ అయితే కొత్త కాన్సెప్ట్ మూవీ. దీనికి రిఫరెన్స్ లేదు. ట్రైలర్ చూశారు. మీ అందరి నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. రేపు థియేటర్‌లోనూ ఇదే రెస్పాన్స్ వస్తుందని, తమ్ముడు మూవీనే ఒక రిఫరెన్స్‌గా ఉంటుందని నమ్ముతున్నాం. సిస్టర్ క్యారెక్టర్ ఎవరు అనుకున్నప్పుడు శ్రీరామ్ వేణు యూఎస్‌లో ఉన్న లయగారిని అప్రోచ్ అయి, స్క్రిప్ట్ చెప్పి ఒప్పించాడు. లయగారు మా సంస్థ ద్వారా మళ్లీ ఇండస్ట్రీకి రావడం హ్యాపీగా ఉంది. కాంతార తర్వాత సప్తమి గౌడను మంచి క్యారెక్టర్‌కు సెలెక్ట్ చేశాడు వేణు. నితిన్‌కు తమ్ముడు మూవీ చాలా ఇంపార్టెంట్. ట్రైలర్ బాగుందంటూ మన మీడియా మిత్రుల నుంచి ఫోన్స్, మెసేజెస్ వస్తున్నాయి. మేము ఎగ్జామ్ రాశాం. జూలై 4న రిజల్ట్ కోసం వెయిట్ చేస్తున్నాం. తప్పకుండా మా మూవీ ఆడియెన్స్‌కు నచ్చుతుందని నమ్ముతున్నాం. ఈ రోజు ప్రేక్షకుల్ని థియేటర్స్‌కు తీసుకురావడం కష్టంగా ఉంది. మా ట్రైలర్ నచ్చింది కాబట్టి మీడియా మిత్రులు మా మూవీకి బాగా ప్రచారం కల్పించారు. గత ఆరు నెలల్లో నాలుగైదు సినిమాలు మాత్రమే ఆదరణ పొందాయంటే థియేట్రికల్‌గా పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మా డైరెక్టర్, హీరో, ఇతర టీమ్ అంతా ఒక మంచి మూవీ చేసేందుకు కష్టపడ్డారు. థియేట్రికల్‌గా ఎంజాయ్ చేయాల్సిన సినిమా తమ్ముడు. మీరు తప్పకుండా మూవీని ఎంజాయ్ చేస్తారు. తమ్ముడు మేకింగ్ టైమ్‌లో టెక్నికల్‌గా క్వాలిటీ కోసం ఎక్కువ రోజులు షూటింగ్ చేయాల్సివచ్చింది. వేణును పిలిచి అడిగితే ఈ సినిమాకు విజువల్, సౌండ్ క్వాలిటీగా చేస్తున్నామని అన్నాడు. బడ్జెట్ గురించి చెప్పగానే, నేను ఇప్పటినుంచి ఒక్క రూపాయి కూడా డ్రా చేయను అన్నాడు, అలాగే నితిన్‌కు ఫోన్ చేసి పరిస్థితి చెబితే రాజుగారు మీరు ఎంత పంపిస్తారో పంపించండి నా రెమ్యునరేషన్ గురించి పెద్దగా డిమాండ్ చేయను అన్నాడు. ప్రొడ్యూసర్ పరిస్థితి తెలుసుకుని డైరెక్టర్, హీరో ఇలా సపోర్ట్ చేయడం గొప్ప విషయం. ఇది ఇండస్ట్రీలో కొత్త ఒరవడిని తీసుకురావాలి. సినిమా సక్సెస్ అయితే అందరి రెమ్యునరేషన్స్ పెరుగుతాయి. కానీ ఫ్లాప్ వస్తే నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ నష్టపోతారు. తమ్ముడు మూవీ ట్రైలర్‌కు జెన్యూన్‌గా ఎన్ని వ్యూస్ వస్తాయో అంతే చెప్పాలనుకున్నాం. సినిమా కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. తెలుగు సినిమా నెంబర్ 1 పొజిషన్‌లో ఉంది. ఈ పొజిషన్‌ను కాపాడాలంటే అందరం కష్టపడాలి. ప్రతి సినిమాను జెన్యూన్‌గా ఆడియెన్స్ ముందుకు తీసుకెళ్లాలి. అందుకు మీడియా మిత్రులు సపోర్ట్ కూడా కావాలి. అన్నారు.

**దర్శకుడు శ్రీరామ్ వేణు మాట్లాడుతూ**- తమ్ముడు మూవీ ట్రైలర్‌కు మీ దగ్గర నుంచి వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే ఆనందంగా ఉంది. నేను మాట్లాడాల్సింది అంతా స్క్రీన్ మీద ట్రైలర్‌లో చూశారు. ఇప్పటినుంచి మా మూవీ గురించి మీరు ఏం చెబుతారో వినాలని ఎదురుచూస్తున్నా. తమ్ముడు కథను కొందరు హీరోలకు చెబితే రిజెక్ట్ చేశారు. కానీ నితిన్ ఈ కథలోని ఎమోషన్ అర్థం చేసుకుని నాకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చారు. రేపు తమ్ముడు సినిమా సాధించబోయే సక్సెస్‌కు క్రెడిట్స్ దిల్ రాజుగారికి, నితిన్‌కు, లయగారికి, నా ఇతర టీమ్ అందరికీ ఇస్తాను. ఈ సినిమాకు షెడ్యూల్, డేట్స్, వెదర్ ఇష్యూస్ వచ్చాయి. అందుకే కొంత లేట్ అయ్యింది. తమ్ముడు పక్కా బెట్ అండ్ బెట్ కమర్షియల్ మూవీ. అయితే ఇందులో కొత్త స్క్రీన్‌ప్లే చూస్తారు. [illegible] కథ లేదు, ఇది లేదు. మా మదర్, సిస్టర్, డాటర్, వైఫ్.. ఇలా నా లైఫ్‌లో ప్రేమించే ఉమెన్ ఉన్నారు. అందుకే నా ఎమోషన్స్ అన్నీ వాళ్లతోనే ఉంటాయి. నా మూవీస్‌లోనూ అదే రిఫ్లెక్ట్ అవుతుంటుంది. తన కోసం కాకుండా సినిమా కోసం ఆలోచించే హీరో నితిన్. పవన్‌గారి తర్వాత అలాంటి క్వాలిటీ నితిన్‌లో చూశాను. నితిన్, నేను, రాజుగారు పవన్‌గారి ఫ్యాన్స్. ఆయన అభిమానులుగా మా మూవీకి తమ్ముడు టైటిల్ పెట్టుకున్నాం. అన్నారు.

**హీరోయిన్ సప్తమి గౌడ మాట్లాడుతూ**- తమ్ముడు మూవీతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. ఈ చిత్రంలో ఫస్ట్ కాస్టింగ్ చేసింది నన్నే. తమ్ముడు మూవీలో రత్న అనే క్యారెక్టర్ చేశాను. నితిన్, లయ, వర్ష, స్వసిక.. ఇలా వీళ్లందరూ బాగా పర్ ఫార్మ్ చేశారు. నాకు వాళ్లతో ఎక్కువగా సీన్స్ ఉండవు. ఎందుకు అనేది మూవీలో చూడండి. దాని ఒక క్యారెక్టర్ నాతో పాటు ఉంటుంది. అజనీష్ లోకనాథ్‌గారి మ్యూజిక్‌లో నేను చేసిన ఫస్ట్ ఫిల్మ్ ఇది. ట్రైలర్‌లో మీరు బీజీఎం ఎంత బాగుందో విని ఉంటారు. తమ్ముడు మూవీ తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు.

**నటి లయ మాట్లాడుతూ**- నేను సినిమా ఇండస్ట్రీ నుంచి విరామం తీసుకుని 20 ఏళ్లవుతోంది. తమ్ముడు మూవీతో తిరిగి నా నట ప్రయాణం మొదలుపెట్టాను. సొంతింటికి తిరిగి వచ్చిన అనుభూతి కలుగుతోంది. బ్రేక్ తర్వాత ఇండస్ట్రీకి రావాలనుకున్నప్పుడు సందేహాలు, భయాలు ఉండేవి. ఈ సినిమా టీమ్ నాలో ఆ భయాన్ని పోగొట్టి నమ్మకాన్ని కలిగించారు. శ్రీరామ్ వేణుగారు నాతో 2 రోజులు ఫోటో షూట్ చేయించి ఈ మూవీకి తీసుకున్నారు. అలాగే ఎంతోమంది ఆర్టిస్టులకు అవకాశాలు ఇస్తున్న దిల్ రాజుగారి బ్యానర్‌తో నేను తిరిగి చిత్ర పరిశ్రమకు రావడం హ్యాపీగా ఉంది. మా ఆన్‌స్క్రీన్ తమ్ముడు నితిన్‌తో వర్క్ చేయడం ఆనందంగా ఉంది. నేను తిరిగి ఇండస్ట్రీకి వచ్చానంటే అందుకు నా భర్త, పిల్లల సహకారం ఎంతో ఉంది. నేను ఇప్పటిదాకా చేయాలనుకున్న పాత్రలు, సినిమాలు చేసే అవకాశం మరోసారి టాలీవుడ్ కల్పించింది. తమ్ముడు సినిమా తప్పకుండా విజయాన్ని సాధిస్తుందనే నమ్మకం మా అందరిలో ఉంది. అన్నారు.

**హీరో నితిన్ మాట్లాడుతూ**- తమ్ముడు మూవీ ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని నమ్ముతున్నాం. ఈ సినిమాకు లయగారు చాలా ఇంపార్టెంట్. ఆమె చాలా బాగా పర్‌ఫార్మ్ చేశారు. అలాగే సప్తమిగౌడ ఈ చిత్రంలో కీ రోల్ చేశారు. స్వసిక చూడ్డానికి సాఫ్ట్‌గా ఉంది గానీ ఈ మూవీలో ఆమె క్యారెక్టర్ సర్‌ప్రైజ్ చేస్తుంది. నా ఎడిటర్ ప్రవీణ్‌పూడి, మా డీవోపీ గుహన్‌గారు, అజనీష్‌గారు మూవీకి బెస్ట్ ఔట్‌పుట్ ఇచ్చారు. మా డైరెక్టర్ వేణుగారు నాలుగేళ్లు ఈ చిత్రం కోసం కష్టపడ్డారు. ఎక్కువగా ఫారెస్ట్‌లో షూట్ చేశాం. నా కెరీర్ బిగినింగ్‌లో దిల్ సినిమాకు రాజుగారు హయ్యెస్ట్ బడ్జెట్ పెట్టారు. అప్పట్లో సెట్ సాంగ్ కోసం 60 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. ఆ సినిమా మంచి హిట్ అయ్యింది. మళ్లీ తమ్ముడు మూవీకి నా కెరీర్‌లోనే హయ్యెస్ట్ బడ్జెట్ ఖర్చుచేశారు. జూలై 4న మా మూవీ పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు.



# జూన్ 27న రాబోతోన్న కన్నప్పను ఆశీర్వదించండి

## - గుంటూరులో జరిగిన ప్రీ రిలీజ్ వేడుకలో డా. మోహన్ బాబు

**డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' విడుదలకు సిద్ధమవుతోంది. డాక్టర్ ఎం. మోహన్ బాబుతో పాటుగా ఈ చిత్రంలో విష్ణు మంచు, ప్రీతి ముకుందన్, అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్ లాల్, ముఖేష్ రిషి, కాజల్ అగర్వాల్ ముఖ్య పాత్రల్లో నటించారు. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై డా. మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. జూన్ 27న తేదీన ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ వేగవంతం చేసిన టీమ్ జూన్ 7న గుంటూరులో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో..**

డా. మోహన్ బాబు మాట్లాడుతూ.. 'మా అమ్మకి పుట్టుకతో రెండు చెవులు వినిపించేవి కావు. అందరూ నా వాయిస్‌ని మెచ్చుకుంటుంటే ఆ మాటలు మా తల్లికి వినిపిస్తే ఎంత బాగుండేది అనుకునేవాడిని. జీవితంలో భయం అనేది ఉండకూడదు. తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడకూడదు. మా విద్యాలయాల్లో విద్యార్థులకు అదే నేర్పిస్తున్నాను. కన్నప్ప సినిమాని ఆ పరమేశ్వరుడు ఆశీర్వదించాడు. దాదాపు ఏడెనిమిది సంవత్సరాలు కష్టపడి ఈ సినిమా తీశాము. నా బిడ్డ ఎంత కష్టపడ్డాడు.. ఎలా ఈ సినిమా తీసాడు అనేది నేను చెప్పదలుచుకోలేదు. సినిమానే మాట్లాడుతుంది. నా కంటే చిన్నవాడు, నా భావ ప్రభాస్ కు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మేమిద్దరం బావా బావా అని పిలుచుకుంటాం. మా మధ్య ఎన్నో ఏళ్ళ అనుబంధం ఉంది. మానవత్వం, మంచి హృదయం ఉన్నవాడు ప్రభాస్. ఇండియాలోనే కాదు, వరల్డ్ వైడ్ గా ఉన్న టాప్ హీరోలలో ప్రభాస్ ఒకడు. సినిమాలో నటించాలని కోరిన వెంటనే ఓకే చెప్పారు. ఆయన వందేళ్ళు క్షేమంగా ఉండాలి. మోహన్ లాల్ వర్సటైల్ యాక్టర్. భారతం గర్వించదగ్గ నటుడు. ఈ మధ్యనే మలయాళంలో ఆయన నటించిన రెండు సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. కన్నప్పలో చేయమని అడిగిన వెంటనే చేస్తానని అన్నారు. శరత్ కుమార్, అక్షయ్ కుమార్, బ్రహ్మానందం.. ఇలా అందరినీ ఆ భగవంతుడే ఈ సినిమాలోకి రప్పించాడు. ప్రభుదేవా డ్యాన్స్ మాస్టర్‌గా ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నారు. ఎన్నో సినిమాల్లో నాకు డ్యాన్స్ అంటే ఏంటో నేర్పించారు. జూన్ 27న రాబోతోన్న 'కన్నప్ప'ను ఆశీర్వదించండి' అని అన్నారు

విష్ణు మంచు మాట్లాడుతూ.. 'కన్నప్ప ఫస్ట్ రోడ్ షో గుంటూరులోనే జరిగింది. మాకు మెమరబుల్ గా నిలిచిపోయింది. ఈ సినిమా తీయడానికి, నేను ఇక్కడ నిలబడటానికి చాలామంది సాయం చేసారు. నాకు మా నాన్న దేవుడు.. ఆయన లేకపోతే నేను లేను. అందుకే మా నాన్నకి ముందుగా థ్యాంక్స్ చెప్పాలి. ఈ జర్నీ స్టార్ట్ చేసినప్పటి నుంచి నిన్నటి వరకూ కూడా బ్రహ్మానందం గారు ఈ సినిమా విషయంలో ధైర్యం చెబుతూనే ఉన్నారు. నాకు ఫోన్ చేసి సినిమా బ్రహ్మాండంగా ఉంటుంది.. ధైర్యంగా ఉండమని ప్రతీ నిమిషం చెబుతూ వచ్చారు. ప్రభుదేవా ఒక కొరియోగ్రాఫర్‌గా, నటుడిగా, డైరెక్టర్‌గా సక్సెస్ చూసారు. ఆయన పనులన్నీ మానుకొని కన్నప్ప సినిమాకి మూడు పాటలు చేయాల్సిన అవసరం లేదు. అయినా మా కోసం చేశారు. అందుకు ఆయనకు ధన్యవాదాలు. ముఖేష్ రిషి, శివ బాలాజీ, రఘుబాబు.. ప్రతీ ఒక్కరికి పేరు పేరునా థ్యాంక్స్. డైరెక్టర్ ముఖేష్ సింగ్ భాష రాకపోయినా 'కన్నప్ప' సినిమా చేయడానికి వెంటనే ఒప్పుకున్నారు. సినిమా ఎప్పుడు చేస్తామో తెలియకుండానే 2017లోనే ఈ ప్రాజెక్ట్ చేయడానికి మ్యూజిక్ డైరెక్టర్ ఒప్పుకున్నారు. ఇది శివాజ్ఞ. ఎవరెవరు ఈ సినిమాలో పనిచేయాలి అనేది శివాజ్ఞతోనే జరిగింది. నా మిత్రుడు ప్రభాస్‌కి నేను ఎప్పటికీ రుణపడి ఉంటా. అతను కన్నప్ప సినిమా చేయడానికి కారణం.. నాన్న మీద ఆయనకు ఉన్న ప్రేమ, గౌరవం. నాన్న కోసం ప్రభాస్ ఈ సినిమా చేసారు కానీ, నాకోసం చేయలేదు. అతనికి ఈ క్యారెక్టర్ చేయాల్సిన అవసరం లేదు. ఈ కాలంలోనూ పెద్దల పట్ల గౌరవం, స్నేహానికి విలువ ఉందనడానికి ప్రభాస్ ఒక ఉదాహరణ. మీరందరూ అతని స్టార్ డమ్‌ని కాదు, అతని వ్యక్తిత్వాన్ని ప్రేమించండి. మోహన్ లాల్ ఒక మహా నటుడు. జీవితంలో ఒక సందర్భంలో మనందరికీ దేవుడు నిజంగానే ఉన్నాడా అనే డౌట్ ఉంటుంది. అక్కడి నుంచే భక్తి పుడుతుంది. దేవుడికి దాసోహం అవుతాం. కన్నప్ప సినిమా కూడా అంతే. ఈ ప్రయాణం ఒక వ్యక్తిగా నన్ను చాలా మార్చింది. దాదాపు 50 ఏళ్ళ తర్వాత కన్నప్ప కథను చిత్రీకరించాం. యాభై ఏళ్ళ తర్వాత కన్నప్ప కథను మరోసారి చెప్పరా అని శివుడు నన్ను ఎన్నుకున్నాడని నేను భావిస్తున్నా. కన్నప్పను ఎన్నో సంవత్సరాలుగా ఒక బిడ్డగా చూసుకున్నాం. జూన్ 27న మీ ముందుకు తీసుకొస్తున్నాం. అందరూ ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని అన్నారు

బ్రహ్మానందం మాట్లాడుతూ.. 'కన్నప్ప' చిత్రంలో విష్ణు బాబు అద్భుతంగా ఉన్నారు. ప్రతీ విషయాన్ని ఆయన మానిటర్‌లో చూసుకునే వారు. గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. నిర్మాతగా మోహన్ బాబు పేరు ఉంటుంది.. కానీ నిర్మాతగా, హీరోగా విష్ణు చాలా కష్టపడ్డారు. మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, శరత్ కుమార్ వంటి వారు అద్భుతంగా నటించారు. ఈ చిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు

రఘు బాబు మాట్లాడుతూ.. 'కన్నప్ప సినిమా ఒక రేంజ్. ఈ సినిమాను కనువిందు చేసేలా న్యూజిలాండ్ లో తీశారు. అద్భుతమైన లొకేషన్స్ లో తీశారు. కామెడీ, యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ కలిసి ఉండే భక్తి సినిమా కన్నప్ప. ఈ సినిమా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ షూటింగ్ లో బాగా ఎంజాయ్ చేశాం. సినిమా చూశాక మీరు కూడా ఎంజాయ్ చేస్తారు' అన్నారు

శివ బాలాజీ మాట్లాడుతూ.. 'ఈ కన్నప్ప సినిమా తరతరాలు నిలిచి ఉంటుంది. మనం కలియుగంలో ఉన్నాం. కొందరు ఇన్ఫ్లుయెన్సర్స్ నెగెటివ్ టాక్ స్ప్రెడ్ చేస్తున్నారు. దేవుణ్ణి ఒక్కటే కోరుకుంటున్నా.. అలా నెగెటివ్ టాక్ స్ప్రెడ్ చేసే వారిని భస్మం చేసే శక్తి మాకివ్వండి' అన్నారు.



బిగ్ బాస్ ఫేమ్ కౌశల్ మాట్లాడుతూ.. 'కన్నప్ప సినిమాలో మంచి క్యారెక్టర్ నాకు ఇచ్చారు. ఇది నాకో అద్భుత అవకాశం. ఈ అద్భుతమైన క్యారెక్టర్ నాకు ఇచ్చినందుకు విష్ణు గారికి, మోహన్ బాబు గారికి ధన్యవాదాలు. న్యూజిలాండ్ లో షూటింగ్ జరుగుతున్న సమయంలో మోహన్ బాబు గారు యూనిట్ అందరినీ కంటికి రెప్పలా చూసుకున్నారు. మమ్మల్ని అందరినీ కన్నబిడ్డల్లా చూసుకున్నారు మోహన్ బాబు గారు. ఇప్పటికి 3 - 4 కన్నప్ప సినిమాలు వచ్చాయి కానీ ఈ కన్నప్ప సినిమా యూత్ అందరికీ అవసరమయ్యే సినిమా. అందరూ ఈ సినిమా చూసి ఎంజాయ్ చేయండి' అన్నారు.

# కుబేర సినిమా చాలా అద్భుతంగా వచ్చింది

- నిర్మాతలు
సునీల్ నారంగ్,
పుస్కూర్ రామ్ మోహన్ రావు

సూపర్‌స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి SVCLLPపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు సినిమా విశేషాల్ని పంచుకున్నారు.



**'కుబేర' ప్రాజెక్టు ఎలా మెటీరియలైజ్ అయింది?**

శేఖర్ కమ్ములగారు 'లవ్‌స్టోరీ' తర్వాత ఈ ఐడియాని మాకు చెప్పడం జరిగింది. ఈ కథకు ధనుష్‌గారు అయితే బాగుంటుందని ఆయన భావించారు. ఆయనకి ఈ కథని చెప్పారు. ధనుష్ గారు కథ 20 నిముషాలు విని వెంటనే సైన్ చేశారు. తర్వాత ప్రాజెక్టుని స్టార్ట్ చేశాము. ధనుష్‌గారు పాన్ ఇండియా స్టార్. ఆయన హిందీలో కూడా సినిమాలు తీశారు. నాగార్జునగారు కూడా ఎప్పటి నుంచో హిందీ సినిమాల్లో ఉన్నారు. రష్మికగారు గురించి అందరికీ తెలుసు. ఇండియాలో ఆమె పాపులర్ యాక్ట్రెస్. కథకి అనుగుణంగానే ఇంత బిగ్‌స్టార్ కాస్ట్‌తో ఈ సినిమాని చేయడం జరిగింది. ధనుష్‌గారు, నాగార్జునగారు, రష్మికగారు అందరూ అద్భుతంగా సపోర్ట్ చేశారు. కుబేర తెలుగు, తమిళ్ ద్విభాషా మూవీ. హిందీలో డబ్ చేసి రిలీజ్ చేస్తున్నాం. ఫస్ట్ కాపీ అల్రెడీ రెడీ అయింది. సినిమా అద్భుతంగా వచ్చింది.

**శేఖర్ కమ్ములగారు ఫస్ట్ టైం ఇంత బిగ్ స్టార్ కాస్ట్‌తో సినిమా చేస్తున్నారు కదా? ఇది ఎంత డిఫరెంట్‌గా ఉండబోతుంది ?**

శేఖర్ కమ్ములగారు మాకు చాలా ఇష్టమైన డైరెక్టర్. ఆయన లీడర్ సినిమా ఎప్పుడు చూసినా సరే చాలా ఫ్రెష్‌గా అనిపిస్తుంది. ఈసారి మరింత బిగ్గర్ స్టార్‌కాస్ట్‌తో తీశారు. కచ్చితంగా ఆడియన్స్ కి చాలా న్యూ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతుంది. చాలా డిఫరెంట్ మూవీ ఇది. శేఖర్‌కమ్ములగారు స్టార్స్ ని క్యారెక్టర్స్‌గానే చూస్తూ సినిమా తీసే ఫిలిం మేకర్. ఈ సినిమాలో కూడా క్యారెక్టర్స్ కనిపిస్తాయి.

**కుబేర కాన్సెప్ట్ ఏమిటి?**

మోస్ట్ రిచెస్ట్ మాన్ ఇన్ ద వరల్డ్, ది పూరెస్ట్ మ్యాన్ ఇన్ ది స్ట్రీట్స్ ఇది కాన్సెప్ట్.

**కుబేర కథలో మిమ్మల్ని ఎక్సైట్ చేసిన ఎలిమెంట్ ఏమిటి?**

శేఖర్‌గారు మంచి ఎమోషన్స్‌తో ఆడియన్స్‌ని టచ్ చేస్తూ ఫీల్ ఉండే సినిమాలను తీస్తారు. ఈ సినిమా కూడా అలాంటిదే. ఇందులో ఉండే ఎమోషన్స్ ఆడియన్స్‌కి కనెక్ట్ అవుతాయి.

**షూటింగ్‌లో ఎలాంటి ఛాలెంజెస్ ఎదుర్కొన్నారు?**

రియల్ లొకేషన్స్‌లో షూట్ చేయడం ఎప్పుడూ కూడా సవాల్‌తో కూడుకున్నదే. ఈ సినిమా కోసం అన్ని రియల్ లొకేషన్స్‌లోనే షూట్ చేశాం. రియల్ స్లమ్స్, గార్బేజ్ డంపింగ్ యార్డ్స్‌లో తీశాము. బొంబాయిలో సినిమాని షూట్ చేయడం మరో ఛాలెంజ్. రియల్ వీధుల్లో సినిమాని షూట్ చేయడం జరిగింది. అది రియల్ ఛాలెంజ్. మేము బడ్జెట్ గురించి ఎప్పుడూ ఆలోచించలేదు. కంటెంట్‌కు కావలసిన బడ్జెట్‌తో ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా చేశాం. సినిమాని చాలా గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నాము. దాదాపు 1600 స్క్రీన్స్‌లో సినిమా రిలీజ్ కాబోతోంది. చాలా అద్భుతమైన ఓపెనింగ్స్ వస్తాయనే నమ్మకం వుంది.

**నాగార్జునగారిని ఎలా ప్రాజెక్టులో తీసుకొచ్చారు?**

నాగార్జునగారితో వర్క్‌చేయాలని మాకు ఎప్పటినుంచో ఉండేది. శేఖర్‌గారికి ఈ పాత్రకోసం నాగార్జునగారు తప్పితే మరొకరు కనిపించలేదు. నాగ్‌సర్‌కి ఈ కథ నచ్చింది. ఆయన చాలా అద్భుతంగా నటించారు. ఆయన్ని తప్పితే మరొకరిని ఆ పాత్రలో ఊహించలేనంత గొప్పగా పెర్ఫార్మ్ చేశారు.

**దేవిశ్రీప్రసాద్ గారి మ్యూజిక్ గురించి ?**

దేవిశ్రీ అద్భుతమైన మ్యూజిక్ డైరెక్టర్. ఈ సినిమా కోసం చాలా డిఫరెంట్ సాంగ్స్ ఇచ్చారు. బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా చాలా అద్భుతంగా వచ్చింది. ధనుష్‌గారు రెండు పాటలు పాడారు. అది డైరెక్టర్‌గారు, దేవిశ్రీగారి కలెక్టివ్ డెసిషన్.

**తమిళ్‌లో కూడా మీరే రిలీజ్ చేస్తున్నారా?**

లేదండి. రాహుల్ అనే డిస్ట్రిబ్యూటర్‌కి ఇచ్చాము.

**సునీల్ గారు.. మీ అబ్బాయి జాన్విని నిర్మాతగా చేయాలనే భావిస్తున్నారా?**

కచ్చితంగా అండి. తనకి సినిమా నిర్మాణం పట్ల చాలా ఆసక్తి ఉంది. చాలా యాక్టివ్‌గా ఉంటుంది. అలాగే మా బ్రదర్ వాళ్ళ అబ్బాయి కూడా ప్రొడక్షన్ పై ఆసక్తి ఉంది.

**నెక్స్ట్ ప్రాజెక్ట్స్ గురించి?**

శేఖర్‌కమ్ములగారితో మరో సినిమా చేయనున్నాం. అయితే ఇంకా హీరో ఎవరనేది ఫైనల్ కాలేదు.

# అలీ క్లాప్‌తో లాంఛనంగా ప్రారంభమైన చండీ దుర్గమా



మంచి ప్యాడింగ్ ఆర్టిస్టులతో పాటు నూతన నటీనటులను పరిచయం చేస్తూ హెచ్ బి జె క్రియేషన్స్, మదర్ అండ్ ఫాదర్ పిక్చర్స్ నిర్మిస్తున్న సినిమా చండీ దుర్గమా. ఈ సినిమాకు జయశ్రీ వెల్లి నిర్మాత. ఒలి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మైను ఖాన్ ఎండీ దర్శకత్వం వహిస్తున్నారు. చండీ దుర్గమా సినిమా పూజా కార్యక్రమాలతో ఈ రోజు హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ కమెడియన్ అలీ ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. కెమెరా స్విచ్ ఆన్ నటుడు చిట్టి చేయగా, ముహూర్తపు సన్నివేశానికి రఘు కారుమంచి దర్శకత్వం వహించారు.

**ప్రముఖ కమెడియన్ అలీ మాట్లాడుతూ..** చండీ దుర్గమా సినిమా ప్రారంభోత్సవానికి అతిథిగా రావడం సంతోషంగా ఉంది. అమ్మవారి కథతో వస్తున్న సినిమా కాబట్టి మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. సినిమా కూడా ప్రేక్షకుల ఆదరణ పొందాలి. ప్రొడ్యూసర్ జయశ్రీగారికి, డైరెక్టర్ మైనుఖాన్‌తో సహా టీమ్ అందరికీ మంచిపేరు తీసుకువస్తుందని ఆశిస్తున్నా. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

**డైరెక్టర్ మైను ఖాన్. ఎండీ. మాట్లాడుతూ..** ఈ రోజు మా చండీ దుర్గమా చిత్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చి క్లాప్ కొట్టిన అలీగారికి థ్యాంక్స్ చెబుతున్నాం. రఘు కారుమంచి, చిట్టి కూడా మాకు సపోర్ట్ చేసేందుకు ఇక్కడికి రావడం సంతోషంగా ఉంది. ఇటీవల అమ్మవారి నేపథ్యంగా సినిమాలు రూపొందడం లేదు. సౌందర్యగారి అమ్మోరు, విజయశాంతిగారి చండీ సినిమా తర్వాత అమ్మవారి కథతో సినిమా రాలేదు. ఇప్పటి ట్రెండ్‌కు అనుగుణంగా, ఈతరం ప్రేక్షకులకు నచ్చేలా డార్క్ థీమ్‌లో సరికొత్త స్క్రీన్‌ప్లే, కాన్సెప్ట్‌తో చండీ దుర్గమా చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ప్రస్తుతం థియేటర్స్‌కు ప్రేక్షకులు రావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో థియేటర్స్‌కు ఆడియన్స్‌ను రప్పించేలా చండీ దుర్గమా సినిమా మేకింగ్‌ను డిజైన్ చేస్తున్నాం. కో ప్రొడ్యూసర్ ఒలీగారు చెప్పిన ఒక పాయింట్ ఆధారంగా ఈ చిత్ర కథను నేను రాశాను. ఇటీవల కాలంలో ఇలాంటి కాన్సెప్ట్ రాలేదు. చండీ దుర్గమా సినిమా ఒక మాస్టర్ పీస్ అవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు.

**నిర్మాత జయశ్రీ వెల్లి మాట్లాడుతూ..** అమ్మవారి నేపథ్యంతో ఒక మంచి కథతో చండీ దుర్గమా సినిమాను నిర్మించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. మన తెలుగు ఆడియెన్స్ అమ్మవారి నేపథ్యంగా వచ్చిన చిత్రాలను ఎంతో ఆదరించారు. మా సినిమాకు కూడా అలాంటి సక్సెస్ ఇస్తారని ఆశిస్తున్నాం. హై క్వాలిటీ మేకింగ్‌తో మంచి ప్యాడింగ్ ఆర్టిస్టులు, ప్రతిభ గల కొత్త నటీనటులతో చండీ దుర్గమా సినిమాను మీ ముందుకు తీసుకొస్తాం అన్నారు.

**సినిమాటోగ్రాఫర్ వైఎస్ కృష్ణ మాట్లాడుతూ..** చండీ దుర్గమా సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. మా మూవీని విజువల్స్ పరంగా కొత్తగా స్క్రీన్ మీద ప్రెజెంట్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. మీ అందరి సపోర్ట్ ఉంటుందని నమ్ముతున్నాం. అన్నారు.

**నటుడు చిట్టి మాట్లాడుతూ..** చండీ దుర్గమా సినిమా ప్రారంభోత్సవానికి అతిథిగా వచ్చి క్లాప్ ఇచ్చిన మా స్నేహితుడు అలీ గారికి థ్యాంక్స్. మైను ఖాన్ మంచి విజన్ ఉన్న డైరెక్టర్. ఆయనతో నేను గతంలో ఓ చిత్రానికి పనిచేశాను. ఈ చిత్రాన్ని అందరికీ నచ్చేలా రూపొందించబోతున్నారు. నిర్మాత జయశ్రీ గారికి, కో ప్రొడ్యూసర్ ఒలిగారికి మిగతా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా... అన్నారు.

**నటుడు రఘు కారుమంచి మాట్లాడుతూ..** చండీ దుర్గమా సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిన మీడియా మిత్రులకు థ్యాంక్స్. ఈ సినిమాతో డైరెక్టర్ మైను ఖాన్, నిర్మాత జయశ్రీ గారు మంచి విజయాన్ని దక్కించుకోవాలని కోరుకుంటున్నా. టీమ్‌లోని అందరికి నా బెస్ట్ విశెస్ అందిస్తున్నా. చండీ దుర్గమా తెలుగు ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండే మూవీ కావాలని కోరుకుంటున్నా. అన్నారు.

**కో ప్రొడ్యూసర్ ఒలి మాట్లాడుతూ..** థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో చండీ దుర్గమా చిత్రాన్ని నిర్మిస్తున్నాం. సరికొత్త స్క్రీన్ ప్లేను ఈ చిత్రంలో చూస్తారు. మా డైరెక్టర్ మైను ఖాన్ సినిమాను బాగా రూపొందిస్తాడనే నమ్మకం ఉంది. మీ అందరి సపోర్ట్ ఇలాగే ఉంటుందని ఆశిస్తున్నాం... అన్నారు.

త్వరలో నటీనటులను ప్రకటించనున్న ఈ చిత్రానికి ఎడిటింగ్, మ్యూజిక్ - ఎండీ, సినిమాటోగ్రఫీ - వైఎస్ కృష్ణ, కో ప్రొడ్యూసర్ - ఒలి, ప్రొడ్యూసర్ - జయశ్రీ వెల్లి, రచన, దర్శకత్వం - మైను ఖాన్ ఎండీ

# మిత్ర మండలి టీజర్ చాలా బాగుంది - ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్

**బన్నీ వాస్ నూతన నిర్మాణ సంస్థ బి.వి. వర్క్స్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్‌టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మిత్ర మండలి'. అభిరుచి గల నిర్మాతలు కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా.విజయేందర్‌రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంతో సోషల్ మీడియా సంచలనం నిహారిక ఎన్.ఎం. తెలుగు తెరకు పరిచయమవుతున్నారు. నూతన దర్శకుడు విజయేందర్ ఎస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్ కు విశేష స్పందన లభించింది. ఈ చిత్రం అపరిమిత వినోదాన్ని అందించనుందనే నమ్మకాన్ని పోస్టర్ కలిగించింది.**



తాజాగా 'మిత్ర మండలి' టీజర్‌ను నిర్మాతలు విడుదల చేశారు. టీజర్ ఆవిష్కరణ కార్యక్రమం ఈరోజు(జూన్ 12) ఉదయం హైదరాబాద్‌లోని ఏఏఏ సినిమాస్‌లో జరిగింది. ఈ వేడుకకు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

త్వరలో థియేటర్లలో నవ్వుల పండుగ రాబోతుందని చాటిం"పేలా 'మిత్ర మండలి' టీజర్ ఉంది. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా పోటాపోటీగా టీజర్‌లో నవ్వులు పంచారు. క్రికెట్ తరహా కామెంటరీతో టీజర్‌ను వినోదభరితంగా మలిచిన తీరు ఆకట్టుకుంది. "బ్యాట్ లేకుండా క్రికెట్ ఆడతారు.. బోర్డు లేకుండా క్యారమ్స్ ఆడతారు.. రోజూ ఎవరో ఒకర్ని ఎర్రి పప్పుని చేస్తారు" అంటూ ప్రధాన పాత్రధారులు ఎలాంటి హాస్యాన్ని పంచబోతున్నారో చెప్పకనే చెప్పేశారు. ఇక టీజర్‌లో వెన్నెల కిషోర్, సత్య మధ్య కామెడీ డైలాగ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆద్యంతం నవ్వులు పంచుతున్న ఈ 'మిత్రమండలి' టీజర్, నిమిషాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

**టీజర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథి, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ..** "బన్నీ వాసు సమర్పిస్తున్న మొదటి సినిమాగా, నా మిత్రులందరూ కలిసి తీసిన ఈ 'మిత్ర మండలి' టీజర్‌ను లాంచ్ చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. నేను యంగ్‌స్టర్స్‌తో ఎక్కువగా టైం స్పెండ్ చేస్తుంటాను. దానివల్ల స్క్రిప్ట్ ఎంపిక వంటి విషయాల్లో ఎంతో హెల్ప్ జరుగుతుంటుంది. ఒకసారి వాసు ఈ కథ వినమని దర్శకుడిని నా దగ్గరకు పంపించారు. కానీ, మీ ముందు కథ చెప్పలేకపోతున్నాను అని దర్శకుడు వెళ్ళిపోయాడు. నేను కథ వినకుండానే, నేరుగా ఈ సినిమా చూడబోతున్నాం. వీరందరి మాటలు వింటుంటే.. దర్శకుడిలో ఎంతో ప్రతిభ ఉందని అర్థమవుతోంది. ప్రియదర్శి మాకు ఒక వెబ్ సిరీస్ చేశాడు. అప్పుడే అనిపించింది.. ఇతను మంచి స్థాయికి వెళ్తాడని. యాక్టర్‌గా ఎంతచేయాలో, ఎంత చేయకూడదో తెలిసిన మనిషి. కోర్ట్ సినిమాలో అద్భుతంగా నటించాడు. సోషల్ మీడియాలో నిహారికకు మంచి ఫాలోయింగ్ ఉంది. తనకి ఆల్ ది బెస్ట్. నిర్మాతలతో నాకు మంచి అనుబంధం ఉంది. టీజర్ చాలా బాగుంది. ఈ చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటూ, చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్." అన్నారు.



**అతిథి, దర్శకుడు అనుదీప్ కె.వి. మాట్లాడుతూ..** "ఈ మిత్ర మండలి చిత్ర దర్శకుడు విజయ్ నాకు స్నేహితుడు. అవుట్ అండ్ అవుట్ కామెడీతో ఈ స్టోరీ రెడీ చేసుకున్నాడు. రైటింగ్ క్రేజీగా ఉంటుంది. సినిమా మొదటి నుంచి చివరి వరకు మీరు ఎంజాయ్ చేస్తూనే ఉంటారు. ఇలాంటి యువ ప్రతిభను ప్రోత్సహిస్తున్న బన్నీ వాస్‌గారికి కృతజ్ఞతలు. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటూ చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్." అన్నారు.



**అతిథి, నిర్మాత ఎస్.కె.ఎన్ మాట్లాడుతూ..** "ఏ హోమం చేసినా మనం ముందుగా వినాయకుడికి పూజ చేస్తాం. మా సినిమా వేడుకలకు గణపతి, ఆది దేవుడు అల్లు అరవింద్ గారే. నన్ను, బన్నీ వాసుని ఆయన బిడ్డల్లాగే చూసుకుంటారు. చేతి ఐదు వేళ్ళు విడివిడిగా ఉన్నట్లు కనిపిస్తాయి కానీ, కలిసే ఉంటాయి. అరవింద్‌గారు ప్రోత్సహించిన కుటుంబం మేము. మేమంతా ఎప్పుడూ కలిసే ఉంటాం. ఆయన కోసం మేము పిడికిలిగా మారడానికి ఎప్పుడూ సిద్ధంగానే ఉంటాం. ఈ మిత్ర మండలి టీజర్ చూస్తుంటే జాతి రత్నాలు, మ్యాడ్, ఆయ్, సింగిల్ సినిమాల వైబ్ వస్తుంది. అవన్నీ హిట్ సినిమాలే. మిత్ర మండలి వాటిని మించిన విజయం సాధించాలని కోరుకుంటున్నాను." అన్నారు.

**చిత్ర సమర్పకులు, నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ..** "ఒక నలుగురు కుర్రాళ్ళు కలిసి చేసే ఐక్లీ కామెడీ ఎలా ఉంటుందో.. మిత్ర మండలి అలా ఉంటుంది. ఇలాంటి సినిమా తీయడానికి 'జాతిరత్నాలు' స్ఫూర్తి. ఒక నలుగురు స్నేహితులు సంతోషంగా నవ్వుకుంటూ మాట్లాడితే చూడటానికి ఎంత బాగుంటుంది. ఇది యంగ్ స్టర్స్ అంతా కలిసి తీసిన సినిమా. మేము వాళ్ళకి మా వంతు సపోర్ట్ ఇచ్చాము. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా, నిహారిక అందరూ అద్భుతంగా చేశారు. ముఖ్యంగా వెన్నెల కిషోర్ - సత్య ట్రాక్ అదిరిపోతుంది. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం. థియేటర్లకు వచ్చి మనస్ఫూర్తిగా నవ్వుకోండి. ఈ సందర్భంగా అరవింద్‌గారికి, అనుదీప్‌గారికి, మిత్రుడు ఎస్.కె.ఎన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు. అల్లు అరవింద్‌గారు మాకు గాడ్‌ఫాదర్ లాంటివారు. ఆయన చేతుల మీదుగా టీజర్ లాంచ్ జరగడం సంతోషంగా ఉంది. నా లైఫ్‌లో మా తల్లిదండ్రులు కంటే కూడా అరవింద్ గారితోనే ఎక్కువ టైం స్పెండ్ చేశాను. ఆయన వల్లే మేము ఎదిగాము. సినీ పరిశ్రమలో నేను ఏం సాధించినా దానికి అరవింద్ గారే కారణం." అన్నారు.

**చిత్ర నిర్మాత భాను ప్రతాప మాట్లాడుతూ..** "అల్లు అరవింద్ గారు మా టీజర్ లాంచ్‌కి రావడం చాలా సంతోషంగా ఉంది. ఆయన రాక మా అందరికీ ఎంతో ఎనర్జీ ఇచ్చింది. అలాగే, అనుదీప్‌గారు మాకు రైటింగ్ పరంగా ఎంతో సహాయం అందించారు. ఈ సినిమా మీ అందరినీ అలరిస్తుందని నమ్మకంగా ఉన్నాము." అన్నారు.

**చిత్ర దర్శకుడు విజయేందర్ ఎస్ మాట్లాడుతూ..** "మా టీజర్ లాంచ్ ఈవెంట్‌కి విచ్చేసిన అల్లు అరవింద్‌గారికి, నా మిత్రుడు అనుదీప్‌కి, అందరికీ నా ధన్యవాదాలు. చాలా సంతోషంగా ఉంది. టీజర్ మీ అందరికీ నచ్చింది అనుకుంటున్నాను. సినిమా కూడా అదే స్థాయిలో ఉండబోతుంది. నేను రాసిన కామెడీని నటీనటులంతా తెరపైన అద్భుతంగా పండించారు." అన్నారు.

**చిత్ర కథానాయకుడు ప్రియదర్శి మాట్లాడుతూ..** "టీజర్ మీ అందరికీ నచ్చింది కదా. సినిమా అంతకుమించి ఎన్నో రెట్లు వినోదాన్ని పంచబోతుంది. ఈ సినిమా కథ చాలా బాగుంది. అందుకే ఇంతమంది నిర్మాతలు ముందుకు వచ్చారు. వాసుగారు మా అందరినీ నడిపించారు. మా లాంటి వారికి స్ఫూర్తిగా నిలుస్తున్న అల్లు అరవింద్‌గారికి ధన్యవాదాలు. విజయ్‌లాంటి రచయితలు, దర్శకులు సినీ పరిశ్రమకు రావాలి. ఈ సినిమా థియేటర్లలో మీ అందరినీ నవ్విస్తుందని నమ్ముతున్నాను." అన్నారు.

**చిత్ర కథానాయిక నిహారిక మాట్లాడుతూ..** "ఇంత మంచి సినిమా నా మొదటి తెలుగు చిత్రం కావడం సంతోషంగా ఉంది. టాలెంటెడ్ యాక్టర్స్ ఈ సినిమాలో నటించారు. వాళ్ళ కామిక్ టైమింగ్ అదిరిపోతుంది. వారందరి నుంచి నేనెంతో నేర్చుకున్నాను. అల్లు అరవింద్‌గారికి, బన్నీ వాసుగారికి, దర్శక నిర్మాతలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు" అన్నారు.

వెన్నెల కిషోర్, సత్య, వీటీవీ గణేష్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న 'మిత్ర మండలి' చిత్రానికి అద్భుతమైన సాంకేతిక బృందం పని చేస్తోంది. ఆర్.ఆర్. ధ్రువన్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్‌గా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్‌గా పీకే, ఆర్ట్ డైరెక్టర్‌గా గాంధీ నడికుడికర్, కాస్ట్యూమ్ డిజైనర్‌గా శిల్పా టంగుటూరు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా రాజీవ్ కుమార్ రామా వ్యవహరిస్తున్నారు.


SAPTA ASWA
BENCHMARK
VYRA
TEASER
OUT
NOW
BUNNY VAS
PRESENTS
మిత్ర మండలి
VIJAYENDAR.S KALYAN MANTHINA BHANU PRATAPA DR. VIJENDER REDDY TEEGALA
RR DHRUVAN PEEKAY SIDDHARTH SJ SOMARAJU PENMETSA GANDHI NADIKUDIKAR
SHILPA TANGUTURU RAJEEV KUMAR RAMA LAKSHMI VENU GOPAL ANANTH KANCHERLA HOUSEFULL
ADITYA MUSIC





## 8 వసంతాలు
### పరిచయమిలా.. సెకండ్ సింగిల్ సాంగ్ రిలీజ్

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్-సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. ఇప్పటికే లీజైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ 'అందమా అందమా' చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ రోజు సెకండ్ సింగిల్ పరిచయమిలా సాంగ్ ని లిలీజ్ చేశారు మేకర్స్.

సోల్ ఫుల్ నెంబర్స్‌కి పాపులరైన హేషమ్ అబ్దుల్ వహాబ్ ఒక బ్యూటీఫుల్ మెలోడీగా స్వరపరిచారు. వనమాలి రాసిన సాహిత్యం అద్భుతంగా వుంది. వెటరన్ సింగర్ కేజేస్ మెలోడీస్ వాయిస్ ఆడియన్స్‌ని మెస్మరైజ్ చేసింది. ఆమె మాగ్నటిక్ వాయిస్‌తో సాంగ్ నెక్స్ట్‌కి వెళ్ళింది. సాంగ్‌లో విజువల్స్ చాలా ప్లజెంట్‌గా వున్నాయి.

నవీన్ యెర్నేని,వై రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అవ్వబోతోంది. అరవింద్ మూలి ప్రొడక్షన్ డిజైన్‌ను, శశాంక్ మాలి ఎడిటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులను అద్భుతమైన కథనంతో ఆకట్టుకుంటుంది.

ఈ చిత్రం జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదల కానుంది.

## డకాయిట్ డబ్బింగ్ పూర్తి





అడివి శేష్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ థ్రిల్లర్ 'డకాయిట్'. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఫైర్ గ్లింప్స్ ఇంటెన్స్ యాక్షన్, స్టైలిష్ విజువల్స్‌తో అదిరిపోయింది. నేషనల్ వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. విజువల్‌గా ఫైర్ గ్లింప్స్ కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది.

ప్రస్తుతం ఈ సినిమా ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తాజాగా అడివి శేష్ డకాయిట్ కోసం డబ్బింగ్ పార్ట్ పూర్తి చేశారు. దీనికి సంబంధించిన ఫోటోని సోషల్ మీడియాలో షేర్ చేశారు. అలాగే టీం జూన్ 8 నుంచి క్రూషియల్ షూటింగ్ షెడ్యూల్‌ని ప్రారంభించనున్నారు. ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలని చిత్రీకరించనున్నారు.

ఈ చిత్రానికి షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని సుప్రియా యార్లగడ్డ నిర్మాతగా, అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం ఈ క్రిస్మస్, డిసెంబర్ 25న గ్రాండ్ థియేట్రికల్ విడుదల కానుంది. ఈ హాలిడే బాక్సాఫీస్ ను షేక్ చేస్తోందని చెప్పడం ఎలాంటి సందేహం లేదు. శేష్‌కు ఇది తొలి హాలిడే రిలీజ్ కావడం విశేషం.

## మెగా సూపర్ గుడ్ ఫిలిమ్స్ ప్రెజెంట్స్ మై లవ్ ఆల్బమ్ సాంగ్ గ్రాండ్‌గా లాంచ్

ప్రతిష్టాత్మక మెగా సూపర్ గుడ్ ఫిలిమ్స్ సమర్పణలో కిషోర్ తేజ, సాత్విక లీడ్ రోల్స్‌లో నటించిన మై లవ్ ఆల్బమ్ సాంగ్ గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. SKT ఎంటర్‌ప్రైస్‌మెంట్స్ బ్యానర్‌లో వాకాడ అప్పారావు నిర్మించిన ఈ ఆల్బమ్ ప్రేక్షకుల మనసులను హత్తుకునే భావోద్వేగంతో కూడిన సంగీతం, రిఫ్రెషింగ్ విజువల్స్‌తో అదిరిపోయింది. ఈ సాంగ్‌కి సురేష్ బనిసెట్టి సాహిత్యం అందించగా, క్రాంతి ఆచార్య మనసుని కదిలించే సంగీతాన్ని అందించారు. కపిల్ కపిలన్ అద్భుతంగా ఆలపించిన ఈ పాట మ్యూజికల్ లవర్స్‌ని మెస్మరైజ్ చేసింది. కిషోర్ తేజ, సాత్విక కెమిస్ట్రీ లవ్లీగా వుంది. రామ్‌రెడ్డి పన్నాల కాన్సెప్ట్, డైరెక్షన్ హార్ట్ టచ్చింగ్‌గా వుంది. జయపాల్ రెడ్డి నిమ్మల సినిమాటోగ్రఫీ విజువల్ ట్రీట్‌ని అందించాయి. ఈ సాంగ్ ఇన్స్టంట్‌గా వైరల్ అయ్యింది.



**సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో హీరో కిషోర్ తేజ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. మా డైరెక్టర్ రామ్‌రెడ్డి ఈ పాట కోసం సిని మాస్కోయిలో కష్టపడ్డారు. చాలా అద్భుతంగా చేశారు. మా డీవోపీ జయపాల్‌రెడ్డి చాలా హార్డ్ వర్క్‌చేసి అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. మేమంతా ఒక టీంగా ఈ సాంగ్‌ని చేయడం జరిగింది. అందుకే ఇంత అద్భుతంగా వచ్చింది. ఈ పాట తెలుగు తమిళ్ హిందీ మూడు భాషల్లో విడుదల చేయడం చాలా ఆనందంగా ఉంది. క్రాంతి చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. పాట చూసి ఎలా ఉందో ఆడియన్స్ డిసైడ్ చేయాలి. మా టీంకి మీడియా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. మా నిర్మాత వాకాడ అప్పారావుగారు చాలా సపోర్ట్ చేశారు. వారి సపోర్ట్‌తోనే సాంగ్ ఇంత అద్భుతంగా వచ్చింది. చాలా మంచి సాంగ్ ఇది. ఆడియన్స్ అందరూ చూసి లైక్ షేర్ సబ్స్క్రైబ్ చేయాలని కోరుకుంటున్నాను' అన్నారు.

**యాక్టర్ రమణ మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. కిషోర్ గారిని వెండితెరపై మీద హీరోగా చూడాలనిపిస్తుంది. ఆయన అవకాశం ఇస్తే ఆయన హీరోగా నేను విలన్‌గా చేస్తాను. ఇది సాంగ్ లాగా లేదు. ఒక సినిమా లాగా ఉంది. కథంతా ఈ సాంగ్‌లో చూపించారు. మ్యూజిక్ కెమెరా ఎడిటింగ్ అన్నీ అద్భుతంగా ఉన్నాయి. పాటని హిట్ చేసి టీమ్ అందర్నీ ఎంకరేజ్ చేయాలని కోరుకుంటున్నాను'అన్నారు

**డైరెక్టర్ తరుణ్ భాస్కర్ మదర్ గీత మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. పాట చాలా మెలోడీస్‌గా ఉంది. అద్భుతమైన ఎమోషన్ ఉంది. సాత్విక కిషోర్ వండర్ఫుల్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. ఈ పాట వినండి. వింటూనే ఉంటారు' అన్నారు.

**దివి మాట్లాడుతూ...** అందరికీ నమస్కారం. లవ్ ఈజ్ వెరీ పెయిన్, అలాంటి ప్రేమ మీద ఇలాంటి మంచి సాంగ్ చేశారు. కాన్సెప్ట్ చాలా బ్యూటిఫుల్‌గా ఉంది. సాత్విక తేజ చాలా బ్యూటిఫుల్ గా ఉన్నారు. తప్పకుండా అందరూ సాంగ్ వినండి'అన్నారు.

**సాత్విక మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. స్క్రీన్ మీద నన్ను నేను చూసుకోవడం ఫస్ట్ టైం. మా టీకి థాంక్యూ. ఈ సాంగ్ తీసినప్పుడు ఎంత స్పెషల్‌గా అనిపించిందో చూసినప్పుడు మీకు అంతే స్పెషల్గా అనిపించిందని అనుకుంటున్నాను. అందరికీ థాంక్యూ.

**డైరెక్టర్ రామ్ రెడ్డి మాట్లాడుతూ..** అందరికీ నమస్కారం. ఇక్కడికి వచ్చిన గెస్ట్‌లకి పేరుపేరునా ధన్యవాదాలు. మీ అందరికీ ఈ సాంగ్ నచ్చిందని అనుకుంటున్నాను. చాలా కష్టపడి ఈ సాంగ్ చేసాం. ఆడియన్స్ మా సాంగ్‌ని ఎంకరేజ్ చేస్తే మేము చాలా హ్యాపీగా ఫీల్ అవుతాం. మంచి కంటెంట్‌తో తీస్తే ఆడియన్స్ ఎప్పుడు కూడా మంచి ఫ్యూచర్ ఇస్తారు. ఈ సాంగ్‌కి కూడా మాకు సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నాను. మా నిర్మాత వాకాడ అప్పారావుగారు చాలా సపోర్ట్ చేశారు. మా హీరో కిషోర్ తేజ చాలా హార్డ్‌వర్క్ చేశారు. తను ఇంకా గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నాను. మా టీమ్ అందరూ నాకు చాలా సపోర్ట్ చేశారు. ఈ సాంగ్‌ని అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అన్నారు.





# మోగ్లీ 2025
## 15 రోజుల భారీ క్లైమాక్స్ యాక్షన్ షెడ్యూల్ పూర్తి



**తన తొలి చిత్రం బబుల్ గమ్‌తో తన అద్భుతమైన నటనతో అలరించిన యంగ్ హీరో రోషన్ కనకాల ప్రస్తుతం 'మోగ్లీ 2025'లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నింగ్ 'కలర్ ఫోటో' డైరెక్టర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై విజనరీ ప్రొడ్యూసర్ టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు.**

ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ మారేడుమిల్లిలో బిగ్ క్లైమాక్స్ యాక్షన్ షెడ్యూల్ పూర్తి చేశారు. 15 రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్‌లో మ్యాసివ్ యాక్షన్ సీక్వెన్సులని షూట్ చేశారు.

ఈ క్లైమాక్స్ సీక్వెన్స్‌లో రోషన్ కనకాల చాలా రిస్క్ తీసుకుని యాక్షన్ స్టంట్స్‌ని పెర్ఫార్మ్ చేశారు. ఈ సీక్వెన్స్ సినిమాలో మేజర్ హైలెట్‌గా వుండబోతున్నాయి. మారేడుమిల్లిలో మూడో షెడ్యూల్ పూర్తి చేశారు. ఇంకొక్క షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది. ఈ నెలలోనే టీజర్ రిలీజ్ చేయబోతున్నారు.

ఈ సినిమాలో విజువల్స్, యాక్షన్ హైలెట్‌గా ఉండబోతున్నాయి. ఈ సినిమాలో మ్యూజిక్‌కి చాలా ఇంపార్టెన్స్ ఉంది. 'మోగ్లీ' ఆల్బమ్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అవుట్ స్టాండింగ్‌గా ఉండబోతుంది. ఆడియన్స్‌కి చాలా కొత్త ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది.

ఇప్పటికే విడుదలైన ఈ సినిమా గ్లింప్స్‌కు ట్రిమెండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ గ్లింప్స్ రోషన్‌ను హై-ఆక్టేన్ యాక్షన్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది.

ఈ చిత్రంతో సాక్షి సాగర్ మదోల్కర్ హీరోయిన్‌గా అరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రానికి రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. కాల భైరవ సంగీతం అందిస్తున్నారు. కోడాటి పవన్ కళ్యాణ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. కిరణ్ మామిడి ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ను పర్యవేక్షిస్తుండగా, నటరాజ్ మాదిగొండ యాక్షన్ సన్నివేశాలను కొరియోగ్రాఫర్ చేస్తున్నారు. స్క్రీన్‌ప్లేను రామ మారుతి ఎం, రాధాకృష్ణ రెడ్డి రాశారు.

ప్రతిభావంతులైన తారాగణం, టెక్నికల్ టీంతో రూపొందుతున్న మోగ్లీ 2025 సినీ ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. మోగ్లీ 2025 ఈ సంవత్సరం చివర్లో విడుదల కానుంది.



# గౌతమ్ సోలో బాయ్ జూలై 4న

బిగ్ బాస్ షోతో పాపులర్ అయిన యంగ్ హీరో గౌతమ్ తాజా చిత్రం 'సోలో బాయ్' ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. నవీన్ కుమార్ దర్శకత్వంలో సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సతీష్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్వేతా అవస్తి, రమ్య పసుపులేటి హీరోయిన్లుగా మెరవనున్నారు. ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో పోసాని కృష్ణ మురళి, అనిత చౌదరి, అరుణ్ కుమార్, ఆర్కే మామ, షఫీ, డాక్టర్ భద్రం వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

ఇప్పటికే విడుదలైన 'సోలో బాయ్' ఫస్ట్ లుక్ పోస్టర్, సాంగ్ సినీ లవర్స్‌ను ఆకర్షిస్తున్నాయి. తాజాగా రిలీజైన పోస్టర్‌లో గౌతమ్.. రమ్య పసుపులేటితో కలిసి కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రొమాంటిక్ లుక్‌లో ఆకట్టుకున్నారు. ఈ పోస్టర్ యూత్‌లో హైప్ క్రియేట్ చేస్తోంది. మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని జూలై 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. యూత్‌ఫుల్ కథతో, రొమాంటిక్ వైబ్‌తో, ఎంటర్‌టైన్‌మెంట్ డోస్‌తో ఈ సినిమా ప్రేక్షకులను ఫుల్ ఎంగేజ్ చేయనుంది. గతంలో 'ఆకాశ వీధుల్లో' చిత్రంతో ఆకట్టుకున్న గౌతమ్ మరోసారి హీరోగా ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నాడో చూడాలి!

**నటీనటులు** – గౌతమ్ కృష్ణ, శ్వేతా అవస్తి, రమ్య పసుపులేటి, పోసాని కృష్ణ మురళి, అనితా చౌదరి, షఫీ, ఆర్కే మామ, భద్రమ్, ఆనంద్ చక్రపాణి, సూర్య, ల్యాబ్ శరత్, అరుణ్ కుమార్, రజినీ వర్మ తదితరులు

# పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైన బ్యాచిలర్స్ ప్రేమకథలు

**యస్.యం. 4 ఫిలిమ్స్ బ్యానర్ పై గీత సింగ్, కార్తిక్ , కాశీ మదన్, ఇషాని, చలానా అగ్నిహోత్రి, శృతి లయ నటీ నటులుగా యం.యస్. వి సాగర్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న చిత్రం "బ్యాచిలర్స్ ప్రేమ కథలు". ఈ చిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్ లో ఘనంగా జరుపుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ప్రముఖ దర్శకులు వి. సముద్ర కెమెరా స్విచ్చాన్ చేయగా, ప్రముఖ దర్శకులు వీర శంకర్ క్లాప్ ఇచ్చారు.**





**చిత్ర దర్శక, నిర్మాత, సాగర్ మాట్లాడుతూ..** ఇంతకుముందు నేను తీసిన "కాలం రాసిన కథలు" సినిమాకు ప్రేక్షకులనుండి మంచి రెస్పాన్స్ వచ్చింది.ఆ ఉత్సాహంతో దానికి సీక్వెల్ గా "బ్యాచిలర్స్ ప్రేమ కథలు సినిమా తీస్తు న్నాను" ఈ సినిమా ద్వారా ప్రేక్షకులకు మంచి సోషల్ మెసేజ్ ఇవ్వబోతున్నాను.అలాగే ఇందు లో కూడా నూతన నటీనటులను ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాను.ఈ నెలలో షూటింగ్ స్టార్ట్ చేసుకుంటున్న ఈ సినిమాను త్వరలో షూటింగ్ పూర్తి చేసుకొని 2025 లోనే విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.

**నటి గీతా సింగ్ మాట్లాడుతూ..** ఆడియన్స్ అందరూ నా పాత్రను కామెడీ ఎక్స్పెక్ట్ చేస్తారు. కానీ ఈ సినిమాలో ఎమోషనల్ పాత్ర చేయబో తున్నాను. ఈ సినిమా ద్వారా సెకండ్ ఇన్నింగ్ స్టార్ట్ చేసే అవకాశం కల్పించి న దర్శక,నిర్మాత సాగర్‌గారికి నా ధన్యవాదాలు అన్నారు.

**నటుడు కార్తిక్ మాట్లాడుతూ..** యూత్ మెచ్చే మంచి మెసేజ్ ఉన్న ఇలాంటి సినిమా ద్వారా ఇండస్ట్రీకు పరిచయం చేస్తున్న సాగర్‌గారికి నా ధన్యవాదాలు.

**నటుడు కాశీ మదన్ మాట్లాడుతూ..** ఇప్పటి వరకు బ్యాచిలర్స్‌పై వచ్చిన సినిమాలన్నీ మంచి హిట్ అయ్యాయి. ఇప్పుడు అదే కోవలో వస్తున్న "బ్యాచిలర్స్ ప్రేమకథలు" సినిమాను కూడా ప్రేక్షకులందరూ ఆదరించి ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

**డి ఓ పి. ప్రసాద్ ఎస్ మాట్లాడుతూ..** ఇలాంటి మంచి కాన్సెప్ట్ ఉన్న సినిమాలు యూత్‌ని ఆక ట్టుకుంటాయి. అలాంటి మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న సినిమా కూడా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను.

**నటి ఇషాని మాట్లాడుతూ..** బెంగళూరులో మోడలింగ్ చేస్తూ సినిమాలో నటించాలని హంటింగ్ చేస్తున్న నాకు యస్.యం.4 ఫిలిమ్స్ బ్యానర్‌లో వస్తున్న "బ్యాచిలర్స్ ప్రేమ కథలు" సినిమాలో నటించే అవకాశం కల్పించిన దర్శక, నిర్మాత సాగర్‌గారికి నా ధన్యవాదాలు

**నటి శృతి లయ మాట్లాడుతూ..** ఈ స్టోరీ విన్నప్పుడు చాలా ఎక్సైట్‌గా ఫీల్ అయ్యాను మంచి సోషల్ మెసేజ్ ఇస్తున్న ఇలాంటి సినిమాలో నటించే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు.

**నటి చలానా అగ్నిహోత్రి మాట్లాడుతూ..** బ్యాచిలర్స్‌కి బాగా కనెక్ట్ అయ్యే ఇలాంటి మంచి మూవీలో నేను భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు.



# హీరో కార్తి, సర్దార్ 2 షూటింగ్ పూర్తి



హీరో కార్తి తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్‌బస్టర్ హిట్ అయిన 'సర్దార్'కి సీక్వెల్ 'సర్దార్ 2'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఫ్రేక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ గ్రాండ్‌గా నిర్మిస్తోంది.

తాజాగా ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా టీం అందరూ సెట్‌లో కేక్ కట్‌చేసి సెలబ్రేట్ చేసుకున్న ఫోటోలని మేకర్స్ షేర్ చేశారు. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్, రజిషా విజయన్ ఫిమేల్ లీడ్స్‌గా నటిస్తుండగా ఎస్ జె సూర్య ఓ పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. సర్దార్2 భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్‌లో తెరకెక్కుతోంది. ఈ సినిమాకి టాప్ టెక్నీషియన్స్ పనిచేస్తున్నారు. సర్దార్ 2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియమ్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్, రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్. విజయ్ వేలుకుట్టి ఎడిటర్. AP పాల్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ వెంకటేష్ సహ నిర్మాతగా, ఎస్. లక్ష్మణ్ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# కట్టలన్ కీలక పాత్రలో సునీల్



బిగ్గెస్ట్ పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ మార్కో విజయం తర్వాత క్యూబ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాత షరీఫ్ మహమ్మద్, తన తదుపరి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌గా కట్టలన్‌ను అనౌన్స్ చేశారు. ఇది పాన్-ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న హై-యాక్షన్ థ్రిల్లర్. ప్రముఖ నటుడు ఆంటోనీ వర్గీస్ (పేపే) హీరోగా నటిస్తున్నారు. దర్శకత్వం పాల్ జార్జ్.

ఈ చిత్రంలో కీలక పాత్రలో సునీల్ నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. సునీల్ స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్న అనౌన్స్ మెంట్ పోస్టర్ అదిరిపోయింది. ఈ మూవీకి కాంతార2 ఫేం అజనీష్ లోకనాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్ సంచలనంగా మారింది. వర్షంలో తడిసిన పేపే, చుట్టూ పడి ఉన్న వృక్ష దేహాలు, ఏనుగు దంతాల మధ్య నిలబడి వుండటం కథలో ఉండబోయే వైలెన్స్ సూచిస్తోంది. మార్కో స్థాయిని మించి ఉండబోతోందని సంకేతాలు ఇస్తోంది. జైలర్, లియో, జవాన్, కూలీ లాంటి చిత్రాలకు టైటిల్ ఫాంట్స్ డిజైన్ చేసిన ఐడెంట్ ల్యాబ్స్ ఈ సినిమాకి కూడా టైటిల్ డిజైన్ చేశారు. కంటెంట్, మార్కెటింగ్ పరంగా క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుండగా, పేపే హై ఇంటెన్సిటీ పాత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న తరుణంలో కట్టలన్ నిజంగా ఒక గొప్ప సినీ అనుభూతి కావడంలో సందేహమే లేదు.

# తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో డీడీ నెక్స్ట్ లెవల్ స్ట్రీమింగ్

ఈసారి సరికొత్తగా సూపర్ నేచురల్ ట్విస్ట్‌తో జీరి సంకొత్త మ్యాడ్‌నెస్‌కు తలుపులు తెరిచింది. పాపులర్ హారర్ కామెడీ 'డెవిల్స్ డబుల్' ఇది 'డీడీ నెక్స్ట్ లెవల్'గా అందరికీ సుపరిచితమైన సంగతి తెలిసిందే. 'దిల్లుకు దుడ్డు'లో ఫ్రాంచైజీలో నాలుగో భాగం ఎక్స్‌క్లూజివ్‌గా తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో కేవలం జీ5లో మాత్రమే స్ట్రీమింగ్‌కు సిద్ధంగా ఉంది. క్రియేటివ్ రైటర్, డైరెక్టర్ ఎస్.ప్రేమ్ ఆనంద్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. హాస్యాన్ని అద్భుతంగా పండించి ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తటంలో తనదైన ప్రత్యేకతను సంపాదించుకున్న సంతానం ఇందులో ప్రధాన పాత్రలో నటించారు. ఇంకా సెల్వ రాఘవన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, గీతికా తివారి తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. ది షో పీపుల్, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ ఈ మూవీ సహ నిర్మాతలుగా వ్యవహరించారు. ఈ యాక్షన్ హారర్ కామెడీలో గందరగోళంతో పాటు ఆశ్చర్యపోయే కామెడీతో పాటు కాస్త చిన్నపాటి భయం కూడా ఉంటుంది. వ్యంగ్యం, స్లాప్‌స్టిక్ కామెడీ కలగలిసి వినోదాత్మకంగా సినిమాను రూపొందించారు. ఇది కచ్చితంగా ప్రేక్షకులను కచ్చితంగా ఎంటర్‌టైన్ చేస్తుంది. కథ విషయానికి వస్తే.. విమర్శనాత్మక స్వభావంతో వ్యవహరించే ఓ సినిమా రివ్యూవర్‌పై ఓ దర్శకుడు ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటాడు. అందువల్ల తనని ట్రాప్ చేయించి ఓ ప్లానింగ్ ప్రకారం శాపగ్రస్తమైన చిత్రంలో ఇరుక్కునేలా చేస్తాడు. ఓ మాయా డైరీ ఈ కథనాన్ని నియంత్రిస్తుంటుంది. అప్పుడు సదరు రివ్యూవర్ ప్రాణాంతకమైన ఆట నుంచి పోరాడి ఎలా బయట పడ్డాడనేదే సినిమా.

తన వాక్ చాతుర్యంతో సినిమాలకు రివ్యూలు చెప్పే కిస్సా (సంతానం)కు విచిత్రంగా ప్రవర్తించే దర్శకుడు హిచ్‌కాక్ ఇరుదయ రాజ్ (సెల్వరాఘవన్). రహస్యంగా ఓ సినిమాను చూడటానికి వ్యక్తిగతంగా రమ్మని ఆహ్వానిస్తాడు. కిస్సా సాధారణంగా డ్రామాతో కూడిన సినిమా అనుకుని వస్తాడు. కానీ నిజానికి సినిమా అలా ఉండదు. ప్రొజెక్టర్ ఓసారి ఆన్ కాగానే, కిస్సా ప్రపంచం ఒక్కసారిగా తలకిందులుగా మారుతుంది. కొంతసేపటికి కిస్సా ఓ దెయ్యాలు, భూ




తాలు ఉండే క్రూయిజ్‌లో కన్ను తెరుస్తాడు. అక్కడ తర్వాతేవి పని చేయవు. అక్కడ పాటించాల్సిన నియమాల గురించి ఓ మ్యాజికల్ డైరీలో రాసి పెట్టబడి ఉంటుంది. అతనితో పాటు మరో ఇద్దరు రివ్యూవర్లు కూడా అందులో చిక్కుకుంటారు. దీంతో వారు డైరీలో విషయాలను డీకోడ్ చేయటానికి సిద్ధమవుతారు. అందులో భాగంగా అతీంద్రియ శక్తుల బలహీనతలు గుర్తించాలి. ఆ సమయంలో ఎదురయ్యే భయానక పరిస్థితులను దాటాలి. ఇంతటితో కథ ముగియదు. కిస్సా గర్ల్‌ఫ్రెండ్ కూడా ఓ ఆత్మగా మారిపోయుంటుంది. ఈ కథాగమనంలో హాస్యంతో నిండిన మలుపులు, రోలర్ కోస్టర్ లాగా అనిపించే సస్పెన్స్ క్షణాలతో నిండి ఉంటాయి. 'డెవిల్స్ డబుల్: నెక్స్ట్ లెవల్' అనేది హారర్, హాస్యం, అడ్వెంచర్‌తో నిండి ఉంది. ఓ సినిమా రివ్యూవర్ తను ఉన్న సినిమా రివ్యూ కథ నుంచి బయట పడ్డాడా.. ఈ కథలో తనే విలనా? సినిమా టైటిల్ కార్డ్స్ పడుతున్నప్పటికీ చివరకు ఎవరు ఏమవుతారనేదే సినిమా.

**జీ5 తమిళ, మలయాళ భాషల బిజినెస్ హెడ్ మరియు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సౌత్‌మార్కెటింగ్ లాయిడ్ సి గ్జేవియర్ మాట్లాడుతూ..** "ZEE5లో అత్యుత్తమ సినిమాలను మా ప్రేక్షకులకు అందించటాన్ని మేము గర్వంగా భావిస్తాం. డెవిల్స్‌డబుల్: నెక్స్ట్ లెవల్ హక్కులను సంపాదించడం ద్వారా, విభిన్నమైన, ఆకర్షణీయమైన ప్రాంతీయ కంటెంట్‌ను అందించాలనే నియమాన్ని మేం పాటిస్తున్నామనే విషయం మరోసారి రుజువైంది. ఇలాంటి వైవిధ్యాన్ని ప్రేక్షకులకు అందించటం ద్వారా మాకు ప్రేక్షకులతో బలమైన అనుబంధం ఏర్పడుతుందనే నమ్మకముంది. దేశవ్యాప్తంగా సౌత్ కంటెంట్‌పై ఆదరణ పెరిగిన దశలో, ఈ సినిమా మా రీజనల్ కంటెంట్ లైబ్రరీలో భాగం కావ టం ఎంతో విలువైనదిగా మేం భావిస్తాం. డెవిల్స్ డబుల్: నెక్స్ట్ లెవ ల్ మా కంటెంట్ ఖజానాకు కొత్త శక్తిని చేరుస్తుందని, అలాగే మా సబ్‌స్క్రైబర్లకు ఉత్తేజకరమైన అనుభవాన్ని అందిస్తుందని మేము ఖచ్చితంగా నమ్ముతున్నాం" అన్నారు.

**నటుడు సంతానం మాట్లాడుతూ** "ఇటీవల నేను చేసిన పాత్రల్లో కిస్సా పాత్ర నా కెరీర్‌లో అత్యంత వినోదభరితమైన, సృజనాత్మకంగా తృప్తి ఇచ్చింది. ఈ పాత్ర బోల్డ్‌గా ఉంటుంది, విలక్షణమైన పాత్ర. సినిమాలను విమర్శించే రివ్యూవర్ అనుకోకుండా తను ఇష్టంగా విమర్శించే సినిమాల్లాగే ఒక సినిమాలో చిక్కుకుంటాడు. ఈ మెటా మాడ్‌నెస్, హారర్-కామెడీలోని మలుపులు, హంగామా అన్నీ కలిపి, అసలైన ఫన్ రైడ్‌గా మారాయి. డెవిల్స్ డబుల్: నెక్స్ట్ లెవల్ ZEE5లో ప్రీమియర్ అవుతున్నందుకు నేను చాలా ఎగ్జైటెడ్‌గా ఉన్నాను. ఇది ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కలిసి చూసే సినిమా. లైట్లు ఆఫ్ చేసి, చేతిలో పాప్‌కార్న్ తీసుకుని ఎంజాయ్ చేయాల్సిన సినిమా. కామెడీ ప్రేక్షకుల అంచనాలను మించి ఉంటుంది. ఆల్ ఇన్ వన్ ప్యాకేజీలాంటి మూవీ. మీరు తమిళ సినిమాలన్నీ చూసేశాం అనుకుంటే.. ఈ సినిమా నిజంగా నెక్స్ట్ లెవెల్ తీసుకెళ్తుంది అని నమ్మకంగా చెప్పగలను" అన్నారు.



SEVEN HILLS PRODUCTIONS
SMT. VEENADHARI
BABY NEHA SRI PRESENTS
GAUTHAM KRISHNA IN & AS
SOLO BOY
PRODUCER SEVENHILLS SATISH DIRECTOR P. NAVEEN KUMAR
EDITOR PRAWIN PUDI MUSIC DIRECTOR JUDAH SANDHY DOP THRILOK SIDDU
IN CINEMAS
4th JULY




RNI No.APTEL / 2001/4894, Chitranjali Telugu Film Weekly. Edited - Printed & Published by Aedula Jayapraksh, # 3, Filmnagar Co-operative Housing Society Complex, Film Nagar, Hyd-500096.